LGTV
# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,100 | పేజీలు -12 | శుక్రవారం - 06 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri

## రష్యా ఆయిల్ బంద్..



### ట్రంప్ వ్యాఖ్యలపై క్రెమ్లిన్ హాట్ కామెంట్స్!

ఏ దేశం నుంచి చమురు కొనాలనేది భారత్ ఇష్టమన్న రష్యా

## భారత్‌కు అమెరికా బంపరాఫర్



ఢిల్లీ: భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా అమెరికాతో జరిగిన ట్రేడ్ డీల్‌లో రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లను నిలిపివేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిఫలంగా అమెరికా.. భారత్‌కు విధించే ప్రతీకార పన్నును 18 శాతం తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందంపై ఇరు దేశాల ప్రతినిధులు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేయనున్నారు.

## 7,8లలో ప్రధాని మోదీ మలేషియా పర్యటన



న్యూఢిల్లీ: మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 7, 8 తేదీల్లో ఆ దేశంలో అధికారికంగా పర్యటించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై కీలక చర్చలు జరగనున్నాయి. మోదీ మలేషియాలో పర్యటించడం ఇది మూడోసారి.

## కేసీఆర్ మళ్లీ సీఎం అయితే సూపర్.. ఇదే జనం మాట: కేటీఆర్

- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు
- రైతు బంద్‌కి ఎన్నికలకు ఏం సంబంధం..?
- హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోని ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం ఇదే'



రాజన్న: మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని రెండేళ్లలో అభివృద్ధి ఏం చేశారని ప్రశ్నిస్తే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అంటున్నారు.

# రాజకీయాల్లో డబ్బుతో కాదు..
# నమ్మకంతో గెలుస్తాం: సీఎం రేవంత్

- 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది'
- ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచన
- ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు
- ప్రభుత్వం చేసింది ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచనలు

కరీంనగర్,: రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని..



- టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలి

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ ఇచ్చిన సర్టిఫికెట్‌పై తీవ్ర అభ్యంతరం
- సర్టిఫికెట్‌ను తక్షణమే రద్దు చేయాలని హార్వర్డ్ యూనివర్సిటీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లేఖ
- రేవంత్‌పై 89 క్రిమినల్ కేసులున్నాయని, ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లారని ఆరోపణ





## ఉమెన్స్ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం.. అమ్మాయిలను కాపాడిన స్థానికులు

## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు: ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం



- లడ్డూ నెయ్యిలో కొవ్వు ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్న వైసీపీ ఎంపీలు
- సీబీఐ, సిట్ నివేదికల్లో క్లీన్ చిట్ వచ్చిందని వెల్లడి
- సత్యశోధన పరీక్షకు సిద్ధమన్న టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- రాజకీయ లబ్ధి కోసమే కూటమి విషప్రచారం చేస్తోందని ఆరోపణ
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ కుట్రలన్న వైసీపీ

అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలను వైసీపీ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, సీబీఐ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు.

## కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!



- మున్సిపల్ ఎన్నికల కోసం కోఆర్డినేటర్ల జాబితాను టీపీసీసీ విడుదల
- అనూహ్యంగా ఈ జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు కనిపించడం

# మీరు చేసింది మహా పాపం...
# ఏక సభ్య కమిషన్ వేస్తున్నాం: సీఎం చంద్రబాబు

- తిరుమల నెయ్యి కల్తీపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజం
- గత వైసీపీ ప్రభుత్వం 2022 నివేదికను ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టిందని ఆరోపణ
- సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రక్షాళన మొదలుపెట్టానని వెల్లడి
- పామాయిల్, కెమికల్స్, జంతువుల కొవ్వుతో నెయ్యి తయారు చేశారని ఆగ్రహం
- దేవుడితో పెట్టుకోవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని తీవ్ర హెచ్చరిక




అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆయన అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల కీలక సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

**భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు**

కరడుగట్టిన నేరస్థులు అసత్యాన్ని ఎలా నమ్మిస్తారో, అలాగే గత పాలకులు ఇప్పుడు మాట్లాడుతున్నారని చంద్రబాబు అన్నారు. "సీబీఐ నివేదికలో కల్తీ లేదని ఎక్కడా చెప్పలేదు. అయినా, కల్తీ జరగలేదని ఎదురుదాడి చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్రంలోని భక్తులందరికీ ఒక సామాన్య భక్తుడిగా విజ్ఞప్తి చేస్తున్నా. దేవునికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాలి. ఈ దోషులను కఠినంగా శిక్షిస్తాం. ఏకసభ్య కమిషన్ వేసి సమగ్ర విచారణ జరిపిస్తాం. ఇప్పటివరకు ఉన్న నివేదికలన్నీ ఆ కమిషన్ ముందు ఉంచుతాం. అవసరమైతే కోర్టులోనూ అదనపు సమాచారం సమర్పిస్తాం. ఇది దేవుడిచ్చిన బాధ్యత, దైవ కార్యం.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు: పవన్ కల్యాణ్



- గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆరోపణలు
- తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు పామాయిల్, రసాయనాలు వాడారని వ్యాఖ్య
- అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కూడా లక్ష కల్తీ లడ్డూలు పంపారని ఆరోపణ
- గత ప్రభుత్వం దేవుడిపైనే పగబట్టిందని, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని విమర్శ
- ఈ వ్యవహారంలో ఎక్కడా సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదని, వాస్తవాలు బయటపెడతామని స్పష్టీకరణ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని

## రెండేళ్లుగా శ్రీవారి లడ్డూల్లో కల్తీ నెయ్యి.. తెలిసినా వైసీపీ ప్రభుత్వం మౌనంగా ఉంది



- తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి
- ఈ వ్యవహారం తెలిసినా గత వైసీపీ ప్రభుత్వం నివేదికను తొక్కిపెట్టిందని ఆరోపణ
- నెయ్యిలో చేపల నూనె, జంతు కొవ్వు కలిసినట్లు ఎన్‌డీడీబీ రిపోర్ట్ ఇచ్చిందని వెల్లడి

## రష్యా ఆయిల్ బంద్.. ట్రంప్ వ్యాఖ్యలపై క్రెమ్లిన్ హాట్ కామెంట్స్!

ఢిల్లీ: భారత్, రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేసి, అమెరికా నుంచి కొనుగోలు చేసేందుకు ప్రధాని మోదీ అంగీకరించారన్న డొనాల్డ్ ట్రంప్ ప్రకటన అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో రష్యా (క్రెమ్లిన్) బుధవారం అత్యంత వ్యూహాత్మకంగా స్పందించింది. భారత్ తన చమురు అవసరాల కోసం ఇతర దేశాల వైపు చూడటం కొత్తేమీ కాదని, అది తమకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కాదని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. అయితే, చమురు కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు న్యూఢిల్లీ నుంచి తమకు ఎటువంటి అధికారిక సమాచారం అందలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, రష్యా ఇచ్చే భారీ స్థాయి చమురును అమెరికా భర్తీ చేయడం ఆచరణాత్మకంగా అసాధ్యమని ఇంధన రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్ ప్రస్తుతం రష్యా నుంచి రోజుకు 15 నుంచి 20 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటోంది. అమెరికా సరఫరా చేసే తేలికపాటి చమురు భారతీయ రిఫైనరీలకు సరిపోదని, రష్యా ఇచ్చే యురల్స్ గ్రేడ్ చమురుకు అది ప్రత్యామ్నాయం కాలేదని నిపుణులు గుర్తు చేస్తున్నారు. నిజానికి 2021 వరకు భారత చమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 0.2 శాతం మాత్రమే ఉండేది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా రాయితీపై చమురు ఇవ్వడంతో భారత్ అతిపెద్ద కొనుగోలుదారుగా అవతరించింది. ఇప్పుడు ట్రంప్ ఒత్తిడి లేదా వాణిజ్య ప్రయోజనాల దృష్ట్యా భారత్ తన దిగుమతులను వైవిధ్యపరుస్తోంది. ఒకవేళ రష్యా సరఫరాను నిలిపివేస్తే, గ్లోబల్ మార్కెట్‌లో ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 120 డాలర్ల వరకు పెరిగి, అమెరికాలోనే పెట్రోల్ ధరలు రికార్డు స్థాయికి చేరే ప్రమాదం ఉందని రష్యా హెచ్చరిస్తోంది.

## భారత్‌కు అమెరికా బంపరాఫర్

మొదటి పేజి తరువాయి

ఈ ఒప్పందంపై ఇరు దేశాల ప్రతినిధులు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేయనున్నారు. అదే సమయంలో అమెరికా నుంచి భారత్ సైతం 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, సాంకేతిక ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రకటనపై వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సైతం స్పష్టత ఇచ్చారు. సీనియర్ అమెరికా అధికారులు వచ్చే వారం ఢిల్లీలో ఒప్పందంపై సంతకం చేయడానికి రానున్నట్లు చెప్పారు. కాగా, ఈ ఫిబ్రవరి 3న భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందం తుది రూపం దాల్చింది. ఈ ఒప్పందం ద్వారా అమెరికా భారతీయ వస్తువులపై విధిస్తున్న సుంకాలను 50శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించి, భారత ఎగుమతులకు కొత్త అవకాశాలు కలిగేందుకు దోహదం చేయనున్నట్లు మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 7,8లలో ప్రధాని మోదీ మలేషియా పర్యటన

మొదటి పేజి తరువాయి

మోదీ మలేషియాలో పర్యటించడం ఇది మూడోసారి. 2024, ఆగస్టులో ఇరు దేశాల మధ్య కుదిరిన 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' తర్వాత ప్రధాని మోదీ చేస్తున్న పర్యటన ఇదే కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ, అన్వర్ ఇబ్రహీంలు భారత్-మలేషియా సంబంధాలలోని పలు అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర తీర సహకారం తదితర రంగాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. వీటితో పాటు డిజిటల్, ఫైనాన్షియల్ టెక్నాలజీ, ఇంధనం, ఆరోగ్యం, విద్య, సంస్కృతి, పర్యాటక రంగాల్లో పరస్పర సహకారాన్ని ఇరు దేశాల నేతలు సమీక్షించనున్నారు. భవిష్యత్తులో రెండు దేశాల ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ మలేషియాలోని భారతీయ కమ్యూనిటీ సభ్యులతో సమావేశం కానున్నారు. పారిశ్రామిక, వ్యాపార రంగ ప్రముఖులతో ఆయన ముఖాముఖి నిర్వహించనున్నారు. ఇదే సమయంలో '10వ భారత్-మలేషియా సీఈఓ ఫోరమ్' కూడా జరగనుంది. ప్రజల మధ్య సంబంధాలను పెంపొందించడం ద్వారా ఇరు దేశాల మైత్రిని మరింత పటిష్టం చేయడమే ఈ భేటీల ప్రధాన ఉద్దేశం. భారత్- మలేషియాల మధ్య సుదీర్ఘమైన చారిత్రక, నాగరికత, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి.

## కేసీఆర్ మళ్లీ సీఎం అయితే సూపర్.. ఇదే జనం మాట: కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని రెండేళ్లలో అభివృద్ధి ఏం చేశారని ప్రశ్నిస్తే మహిళకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అంటున్నారు. ఉచిత ప్రయాణం అంటే స్త్రీలకు ఫ్రీ ఇచ్చి, పురుషులకు రెట్టింపు చార్జీ వసూలు చేయడమేనా? అని ప్రశ్నించారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీల ముఖ్యనేతలు రంగంలోకి దిగారు. అభ్యర్థుల్ని గెలిపించుకునే బాధ్యతల్ని బుజాన వేసుకున్నారు. ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. గురువారం కేటీఆర్ సిరిసిల్ల మున్సిపల్ ఒకటవ వార్డు జ్యోతి నగర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో పెన్షన్లు నాలుగు వేలకు పెంచుతామని చెప్పారు. పెంచలేదు. ఎన్నికల తరువాత రైతుబంధు అంటున్నారు. రైతు బంద్‌కి ఎన్నికలకు ఏం సంబంధం..? ఫ్రీ స్కూటి ఇస్తానని, ఇవ్వకుండా లూటీ చేస్తున్నారు. నాపై కోపంతో సిరిసిల్ల జిల్లా తీసేస్తారట. మళ్ళీ కేసిఆర్ ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని అంటున్నారు. జ్యోతినగర్ అభివృద్ధి విషయంలో ఏమైనా తప్పు జరిగితే క్షమించండి. కేసీఆర్ కిట్ తీసివేశారు, కేసీఆర్ పేరు ఉందని తీసేస్తారా..? అవసరమైతే ఇందిరమ్మ కిట్ అని పేరుపెట్టి, కొనసాగించాలి. కొత్త సంక్షేమ పథకాలు ఇవ్వడం కాదు, ఉన్న పథకాలు తీసేశారు.ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్ధిని గెలిపించండి, జ్యోతినగర్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను.హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక పట్టించుకోని ప్రభుత్వానికి బుద్ది చెప్పే అవకాశం ఇదే'అని వ్యాఖ్యానించారు.

## రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్ వెనక్కి తీసుకోవాలని హార్వర్డ్ వర్సిటీకి లేఖ పంపాను: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ ఇటీవల జారీ చేసిన సర్టిఫికెట్‌పై తీవ్ర వివాదం రేగింది. ఈ సర్టిఫికెట్‌ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అదే యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురువారం హార్వర్డ్ అధ్యక్షుడికి, డీన్‌కు ఘాటైన ఈ-మెయిల్ పంపారు. దేశంలోనే అత్యధికంగా 89 క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న, ఓటుకు నోటు కేసులో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా దొరికి జైలు జీవితం గడిపిన వ్యక్తికి హార్వర్డ్ సర్టిఫికెట్ ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కుమార్ తన లేఖలో సీఎం రేవంత్ రెడ్డి ట్రాక్ రికార్డును ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు. "దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎదుర్కోనన్ని క్రిమినల్ కేసులు (89) ఎదుర్కొంటూ, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికి, దాదాపుగా 50 రోజులు జైలులో గడిపి, ఇప్పుడు సీఎంగా పలు కుంభకోణాలకు పాల్పడుతూ, తెలంగాణ ప్రజల మీద ప్రతీకారం తీర్చుకుంటున్నారు. ప్రతిచోటా ప్రత్యర్థులపై అభ్యంతరకరమైన భాషను ప్రయోగిస్తున్న ఇలాంటి రాజకీయ నాయకుడు 21వ శతాబ్దానికి పనికిరాడు. ప్రాచీన రాతి యుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండి ఉండరు. ఇంతటి ట్రాక్ రికార్డు ఉన్న నాయకుడికి హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికెట్ ఇవ్వడం దేనికి సంకేతం?" అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు తాను హార్వర్డ్‌కు పంపిన ఈ-మెయిల్ సారాంశాన్ని ఆయన మీడియాకు విడుదల చేశారు.

## ఉమెన్స్ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం.. అమ్మాయిలను కాపాడిన స్థానికులు

ముషీరాబాద్: హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో ఉమెన్స్ హాస్టల్‌లో అ?గ్ని ప్రమాద ఘటన చోటుచేసుకుంది. వాష్‌రూమ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో గీజర్ పేలి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమై.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. మరోవైపు.. మంటలు వ్యాపించిన సమయంలో హాస్టల్‌లో ఉన్న ఇద్దరు అమ్మాయిలను స్థానికులు నిచ్చెన సాయంతో కిందకు తీసుకువచ్చినట్టు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాంధీనగర్‌లో 'సుధామ పీజీ అకామిడేషన్ ఫర్ విమెన్' హాస్టల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కాగా, వాష్‌రూమ్‌లో షార్ట్ సర్క్యూట్‌తో గీజర్ పేలి మంటలు చెలరేగినట్టు తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో హాస్టల్‌లో విద్యార్థినులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కానీ, హాస్టల్‌లో మంటలు వేగంగా వ్యాపించి భవనం నుండి భారీగా పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ముషీరాబాద్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు భారీగా ఎగిసిపడటంతో హాస్టల్‌లోని ఫర్నిచర్, దుస్తులు, ఇతర వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఇక, హాస్టల్ యజమాన్యం నుండి వివరాలు సేకరిస్తున్న పోలీసులు.. భవనంలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## రాజకీయాల్లో డబ్బుతో కాదు.. నమ్మకంతో గెలుస్తాం: సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్ధాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## మీరు చేసింది మహా పాపం... ఏక సభ్య కమిషన్ వేస్తున్నాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఇది దేవుడిచ్చిన బాధ్యత, దైవ కార్యం. ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

దేవుడితో పెట్టుకోవద్దు.. ఇది దుర్మార్గమైన అపచారం

వైసీపీ నేతలకు దేవుడిపై విశ్వాసం లేకపోవచ్చని, కానీ విశ్వాసం ఉన్న కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే హక్కు వారికి లేదని చంద్రబాబు హెచ్చరించారు. "అంతర్వేదిలో రథం తగలబడితే కందిరీగలు కొరికాయని, ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే 'అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి' అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు. విశ్వాసం లేకపోతే దేవుడి జోలికి రావొద్దు. దేవుడి పవిత్రతను దెబ్బతీయడం దుర్మార్గం. చరిత్రలో ఇప్పటివరకు శ్రీ వెంకటేశ్వర స్వామి జోలికి ఎవరూ రాలేదు. బ్రిటిష్ వాళ్లు కూడా స్వామివారి సంప్రదాయాలను గౌరవించి, మరింత అభివృద్ధి చేశారు. అలాంటిది మీరు చేసిన ఈ పని దుర్మార్గమైన అపచారం" అని ఆయన తీవ్రంగా ఖండించారు.

సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రక్షాళన

తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి ప్రాధాన్యతగా పరిపాలన, దైవ కార్యాల ప్రక్షాళనపై దృష్టి సారించానని చంద్రబాబు వివరించారు. "ముఖ్యమంత్రిగా నా కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఒక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించడం నా మొదటి సంతకం. మానవ సేవ కన్నా ముందు మాధవ సేవ




ముఖ్యమని భావించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తిరుమల ప్రక్షాళన కోసం టీటీడీ ఈఓగా శామలరావును నియమిస్తూ రెండో సంతకం చేశాను. ఈ రెండు పనులు పూర్తి చేశాకే ఇతర కార్యక్రమాలు చేపట్టాను" అని ఆయన తెలిపారు. అనంతరం తిరుమలలో పరిస్థితులను సమీక్షించి, కల్తీ జరుగుతోందన్న అనుమానంతో నెయ్యి శాంపిళ్లను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ)కు పంపించామని, ఆ నివేదికలోనే కల్తీ వాస్తవాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు.

2022లోనే నివేదిక.. అయినా తొక్కిపెట్టారు

ఈ కల్తీ వ్యవహారం కొత్తగా బయటపడింది కాదని, 2022లోనే గత వైసీపీ ప్రభుత్వానికి దీనిపై నివేదిక అందిందని చంద్రబాబు సంచలన విషయాలు వెల్లడించారు."2022లో సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ జరుగుతోందని చాలా స్పష్టంగా ఉంది. కానీ, ఆ నివేదికను వాళ్లు ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టారు. యథేచ్ఛగా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించారు" అని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ఏర్పాటైన సిట్ విచారణలో మరింత భయంకరమైన నిజాలు బయటపడ్డాయని, నెయ్యి తయారీలో పామాయిల్, ప్రమాదకర రసాయనాలు, చివరికి జంతువుల కొవ్వు (యానిమల్ ఫ్యాట్) కూడా వాడుతున్నట్లు తేలిందని ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఐదేళ్లలో హిందూమతంపై దాడి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు పరాకాష్టకు చేరాయని చంద్రబాబు విమర్శించారు. "ఒకప్పుడు ఇదే అసెంబ్లీలో తిరుమల రెండు కొండలే, ఏడు కొండలు కాదని మాట్లాడినప్పుడు మేం వ్యతిరేకించాం. విజయనగరంలో రాముడి విగ్రహం తల నరికివేస్తే, అక్కడికి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలనుకున్న నాపైనే కేసు పెట్టారు. అంతర్వేదిలో రథం తగలబడితే ఎలుకలు కొరికాయని చెప్పారు. ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే 'అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి' అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు" అని ఆయన మండిపడ్డారు.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, ఇందులో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, భగవంతుడి ముందు వారు మోకరిల్లే వరకు తమ యుద్ధం ఆగదని హెచ్చరించారు. నెయ్యి పేరుతో పామాయిల్, ప్రమాదకరమైన రసాయనాలు వాడి భక్తుల మనోభావాలను, ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంపై మాట్లాడేటప్పుడు తాము అన్ని పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల సమావేశం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో పవన్ మాట్లాడారు. పవన్ కల్యాణ్ తన ఆరోపణలకు సంబంధించిన గణాంకాలను కూడా మీడియా ముందుంచారు. "తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఓ నిర్దిష్ట కంపెనీ 59.70 లక్షల కిలోల నెయ్యి సరఫరా చేసినట్లు అధికారికంగా లెక్కలు చూపింది. కానీ, మా వద్ద ఉన్న ఆధారాల ప్రకారం, అదే కంపెనీ 58 లక్షల కిలోలకు పైగా పామాయిల్, దానికి సంబంధించిన ప్లాంట్ బేస్డ్ ఉత్పత్తులను కొనుగోలు చేసింది. అంతేకాకుండా, సుమారు 1.70 లక్షల నుంచి 2 లక్షల కిలోల వరకు రసాయనాలను కూడా కొనుగోలు చేసినట్లు ఆన్ రికార్డ్ ఆధారాలున్నాయి. నెయ్యి సరఫరా చేస్తున్నామని చెప్పి, పామాయిల్, రసాయనాలు కొనుగోలు చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటి? ఇది కల్తీ నెయ్యి కాదు, కల్తీ వనస్పతి, కల్తీ పామాయిల్" అని పవన్ వివరించారు. ఈ కుంభకోణం కేవలం తిరుమలతోనే ఆగిపోలేదని, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి కూడా ఇక్కడి నుంచి పంపిన లక్ష లడ్డూలు సైతం ఈ కల్తీ నెయ్యితో తయారు చేసినవేనని పవన్ ఆరోపించారు. దేశమంతా ఎంతో పవిత్రంగా జరుపుకున్న కార్యక్రమానికి సైతం కల్తీ లడ్డూలు పంపి హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వానికి దేవుడిపై, హిందూ సంప్రదాయాలపై పగ ఉందని, అందుకే ఇలాంటి



చర్యలకు పాల్పడ్డారని పవన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. "వీరికి ఏడుకొండల స్వామిపై ఎందుకో పగ. ఏడు కొండలు ఎందుకు, రెండు చాలు అన్న చరిత్ర వీరిది. వీరు వ్యక్తులపై, ప్రత్యర్థులపై కాదు, ఏకంగా భగవంతుడిపైనే పగబట్టారు. ఈ కుట్ర వెనుక ఉన్న వారి వారసత్వం, వారి పరంపర ఎలాంటిదో ప్రజలు గమనించాలి. అందుకే ఈ అంశాన్ని సరిదిద్ది, వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. "గత ఐదేళ్లలో, అంటే 2019 నుంచి 2024 వరకు, రాష్ట్రంలో వైసీపీ పాలనలో హిందూ ధర్మానికి, దేవాలయాలకు తీరని అపచారాలు జరిగాయి. ఇవి చాలా సున్నితమైన అంశాలు. మత విశ్వాసాలతో ముడిపడి ఉన్న విషయాలపై ఆనాటి ప్రభుత్వ పెద్దలు చూపిన నిర్లక్ష్యం, వారి బాధ్యతారాహిత్యం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, రామతీర్థంలో సాక్షాత్తూ శ్రీరామచంద్రమూర్తి విగ్రహ శిరచ్ఛేదనం జరిగితే, దాన్ని ఎవరో ఆకతాయి చేసిన పనిగా తేల్చేశారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలకు అశుద్ధం పూస్తే, దానిని ఎవరో పిచ్చోడి చర్యగా చిత్రీకరించి చేతులు దులుపుకున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయంలో వెండి సింహాలు మాయమైతే, 'అవి పోతే ఇంకొకటి కొంటాం, వాటితో ఏమైనా మేడలు, మిద్దెలు కడతామా?' అని అప్పటి మంత్రులు ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడారో ప్రజలు మర్చిపోలేదు. ఇక అంతర్వేదిలో పవిత్రమైన రథం కాలిపోతే, దాన్ని మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనిగా తేల్చేసి కేసును పక్కన పెట్టేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా, ఆనాటి ప్రభుత్వంలో ఒక్కరు కూడా బాధ్యతగా మాట్లాడటం గానీ, కఠిన చర్యలు తీసుకోవడం గానీ చేయలేదు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇలాంటి పాత విషయాలపై ఆరోపణలు, విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందాల్సిన అవసరం మాకేముంటుంది? మా దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి కాబట్టే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నాం. జరిగిన వాస్తవాలు మాకు తెలిసి కూడా ప్రజలకు చెప్పకపోతే, భవిష్యత్తులో వారే మమ్మల్ని నిలదీస్తారు, 'మీకు తెలిసినా ఎందుకు మౌనంగా ఉన్నారు?' అని అడుగుతారు. అందుకే బయటకు వచ్చి మాట్లాడుతున్నాం. గత ఐదేళ్లలో హైందవ సంస్కృతి, మన ధర్మంపై వైసీపీ ప్రభుత్వం తరచుగా దాడులకు, అపవిత్ర కార్యాలకు తెగబడింది. అందుకే దీనిపై మాట్లాడాల్సిన, ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం జరిగిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, ఎదురు మాపైనే విమర్శలు చేస్తున్నారు. ఒకటే విషయాన్ని స్పష్టంగా చెప్తున్నాను... భగవంతుడి మీద పగ పెట్టుకున్నవాడు ఎవడైనా సరే సర్వనాశనం అయిపోతాడు. చరిత్రలో అలా బతికి బట్ట కట్టిన దాఖలాలు కూడా లేవు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి" అని పవన్ తీవ్ర హెచ్చరికలు చేశారు.

## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు: ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం

మొదటి పేజి తరువాయి

సీబీఐ నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని వారు తెలిపారు. ఉండవల్లిలో కూటమి నేతలు చేసిన విమర్శలకు కౌంటర్‌గా గురువారం ఢిల్లీలో వైసీపీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి మీడియా సమావేశం నిర్వహించారు. రాజకీయ ప్రయోజనాల కోసం భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ వచ్చిన ఆరోపణలపై సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, అందులో నిజం లేదని తేల్చిందని వైసీపీ నేతలు గుర్తుచేశారు. ఆ తర్వాత సీబీఐ కూడా అదే నిర్ధారణకు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, కూటమి ప్రభుత్వం కావాలనే విషప్రచారం చేస్తూ, ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వారు ఆరోపించారు.

ఏ ప్రమాణానికైనా సిద్ధం: వైవీ సుబ్బారెడ్డి

టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తనపై చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, ఎలాంటి పరీక్షకైనా తాను సిద్ధమని సవాల్ విసిరారు. "నేను టీటీడీ ఛైర్మన్‌గా ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే పనులు చేయలేదు. స్వామివారి సాక్షిగా ఏ ప్రమాణం చేయడానికైనా నేను రెడీ. అవసరమైతే దేవుడి ముందు సత్యశోధన (పాలిగ్రాఫ్)



పరీక్షకు కూడా సిద్ధంగా ఉన్నాను" అని ఆయన స్పష్టం చేశారు. నెయ్యి సరఫరాను పెంచేందుకే నిబంధనలు సవరించామని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడలేదని వివరించారు. వివాదాస్పదమైన 'బోలె బాబా' కంపెనీ సరఫరా నిబంధనల సవరణకు ముందే జరిగిందని, అది కూడా టీడీపీ హయాంలోనే మొదలైందని గుర్తుచేశారు. తనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న చిన్న అప్పన్న తన పీఏ కాదని, కేవలం ఏపీ భవన్‌లో లైజన్ ఆఫీసర్ మాత్రమేనని ఆయన తేల్చిచెప్పారు.

దేవుడిని రాజకీయాలకు వాడుకుంటున్నారు: మిథున్ రెడ్డి

వైసీపీ లోక్‌సభా పక్ష నేత మిథున్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం పవిత్రమైన వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకుంటున్నారని, ఇది ఘోరమైన తప్పని విమర్శించారు. "సిట్ నివేదిక చంద్రబాబు ఆరోపణలు అబద్ధమని తేల్చింది. దాన్ని జీర్ణించుకోలేక ఇప్పుడు మళ్లీ కొత్త కమిటీలు వేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి గారు వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. అలాంటి వ్యక్తిపై ఇలాంటి నీచమైన ఆరోపణలు చేయడం దుర్మార్గం" అని మిథున్ రెడ్డి అన్నారు.

వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ కుట్ర: గురుమూర్తి

తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ.. సీబీఐ, సిట్ నివేదికలు టీడీపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటివని, అందుకే ఆ నివేదికలను పక్కనపెట్టి మళ్లీ కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. "ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గత జనవరి నుంచి టీటీడీ ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు" అని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆరోపణలు రాగానే 'బోలె బాబా' కంపెనీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామని, కానీ ఇప్పుడు కావాలనే పాత విషయాలను తవ్వి తీస్తున్నారని విమర్శించారు. దేవుడితో రాజకీయాలు చేసేవారికి తగిన శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. దర్యాప్తు సంస్థల నివేదికలను గౌరవించి, అసత్య ప్రచారాలను వెంటనే ఆపాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు.

## రెండేళ్లుగా శ్రీవారి లడ్డూల్లో కల్తీ నెయ్యి.. తెలిసినా వైసీపీ ప్రభుత్వం మౌనంగా ఉంది



అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో భారీగా కల్తీ జరిగిందని, ఈ విషయం తెలిసినా గత వైసీపీ ప్రభుత్వం వాస్తవాలను తొక్కిపెట్టిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన ఆరోపణలు చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశంలో గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో సమావేశం ముగిసిన అనంతరం కూటమి నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పయ్యావుల మాట్లాడుతూ, ప్రజలకు నిజాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను బయటపెడుతున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గిందని, నెయ్యి మంచి వాసన రావడం లేదని భక్తుల నుంచి విస్తృతంగా ఫిర్యాదులు వచ్చాయని పయ్యావుల గుర్తుచేశారు. పోటు కార్మికులు సైతం నెయ్యి నూనెలా జారిపోతోందని చెప్పినా, అప్పటి పాలకులు దాన్ని ఆర్గానిక్ నెయ్యి అంటూ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమల ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు.. అనుమానంతో నాలుగు ట్యాంకర్ల నెయ్యి శాంపిళ్లను గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ) ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపారని వివరించారు. ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదికలో అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని పయ్యావుల తెలిపారు. ఆ నెయ్యిలో సోయాబీన్, సన్‌ఫ్లవర్, చేపల నూనె, కొబ్బరి నూనె, పామాయిల్, వెజిటెబుల్ ఆయిల్ వంటివి కలిపినట్లు నివేదిక స్పష్టం చేసిందని అన్నారు. అంతటితో ఆగకుండా అందులో జంతు కొవ్వు కూడా కలిసినట్లు తేలిందని, ఇది అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. "భోలేబాబా డెయిరీలో తయారైన ఈ పదార్థానికి నెయ్యి అని పేరుపెట్టారు. దానికి నెయ్యి వాసన, రూపం వచ్చేందుకు రకరకాల రసాయనాలు కలిపారు. 2022లో మొదలైన ఈ నేరం 2024 వరకు నిరాటంకంగా కొనసాగింది. ఇదంతా తెలిసినా గత ప్రభుత్వం ఈ నివేదికను తొక్కిపెట్టింది" అని పయ్యావుల ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.

## కాంగ్రెస్ కోఆర్డినేటర్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ప్రచార హడావిడితో రాజకీయం హీటెక్కింది. ఈ క్రమంలో గురువారం ఓ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల కోసం కోఆర్డినేటర్ల జాబితాను టీపీసీసీ విడుదల చేసింది. అయితే అనూహ్యంగా ఈ జాబితాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు కనిపించడం చర్చనీయాంశమైంది. నిజామాబాద్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ, ఇల్లందు మున్సిపాలిటీకి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, షాద్ నగర్ మున్సిపాలిటీకి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్లు టీపీసీసీ లిస్టులో దర్శనమిచ్చాయి. పైన చెప్పుకున్న ముగ్గురికి అనర్హత వివాదంలో స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలిసిందే. కారు గుర్తు మీద పార్టీ ఫిరాయించారని 10 మందిపై బీఆర్ఎస్ తెలంగాణ స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వీళ్లలో ఇప్పటిదాకా కడియం శ్రీహరి, దానం నాగేందర్ తప్ప మిగతా 8 మందికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చిట్ ఇచ్చారు. వాళ్లు పార్టీ మారారు అనడానికి ఎలాంటి ఆధారాల్లేవని.. ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారంటూ తీర్పు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికలు సాధారణంగా పార్టీ గుర్తు మీద జరిగే ఎన్నికలు. ఈ తరుణంలో.. నెక్స్ట్ ఏం జరగనుందో చూడాలి.

## మరో రెండేళ్లలో కేసీఆర్ సీఎం అవుతారు... అప్పుడు మిగిలిన పనులు చేసుకుందాం: హరీశ్ రావు



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరో రెండేళ్లలో మరోసారి ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు ఏమీ చేయరని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీశ్ రావు మాట్లాడుతూ, మనల్ని బాగా చూసుకునే వారికే ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు పందులతో ఉన్న గజ్వేల్ ఆసుపత్రి కేసీఆర్ వచ్చాక ఎలా అయిందో అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది కానీ వాటిని అమలు చేయలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ఇవ్వలేదు కానీ బంగారం ధర మాత్రం భారీగా పెరిగిందని అన్నారు. అప్పుడు బంగారం ఆశపెట్టిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట్లాడటం లేదని విమర్శించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులపై తిట్ల వర్షం కురిపించడం తప్ప రేవంత్ రెడ్డికి తెలిసిందేమీ లేదని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్‌లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆరోపించారు. ఎన్నికల తర్వాత రైతు బంధు ఇస్తామని ముఖ్యమంత్రి అంటున్నారని, కానీ ఈ నెల 11 లోపు ఇవ్వకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే అభివృద్ధి విషయంలో కేసీఆర్‌తో పోటీ పడాలని సవాల్ చేశారు.

# వనదేవతలు సమ్మక్క-సారక్క హుండీల లెక్కింపు ప్రారంభం

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ టిటిడి కల్యాణ మండపంలో మేడారం సమ్మక్కసారక్క వనదేవతల హుండీ లెక్కింపు ప్రక్రియను గౌరవ మంత్రి కొండా సురేఖ అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, మేడారం జాతరకు దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు సమర్పించిన కానుకలను పూర్తిస్థాయి భద్రతా చర్యలు, పారదర్శక విధానాలతో లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో, సంబంధిత అధికారుల సమక్షంలో నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.భక్తుల విశ్వాసానికి ఎలాంటి లోటు లేకుండా, ప్రతి రూపాయి జాగ్రత్తగా లెక్కించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. మేడారం సమ్మక్కసారక్క వనదేవతల ఆశీస్సులతో జాతరను విజయవంతంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో ప్రచారం చాకలి శ్రీలత జోరు

– బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఓటు వేసి ఆశీర్వదించండి



లోకల్ గైడ్ తెలంగాణ, వికారాబాద్ ప్రతినిధి:వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి 8వ వార్డులో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. స్వతంత్ర అభ్యర్థిగా చాకలి శ్రీలత బరిలో ఉన్న తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రజల ఆశీస్సులు కోరుతూ ఆమె ముందుకు సాగుతున్నారు. వార్డులోని ప్రతి గల్లీలో తిరుగుతూ తమ బ్యాట్ గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని చాకలి శ్రీలత దంపతులు అభ్యర్థిస్తున్నారు.వార్డు ప్రజలతో ఉన్న పాత పరిచయాలు, ఆయన అనుచరుల స్నేహపూర్వక సంబంధాలు ప్రచారానికి ప్లస్ పాయింట్‌గా మారాయి. వెళ్ళిన ప్రతిచోటా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.పార్టీ రాజకీయాలతో సంబంధం లేకుండా, వ్యక్తిగత వ్యక్తిత్వం మరియు సేవా దృక్పథాన్ని చూసి తమ ఓటు చాకలి శ్రీలత కె ఓటు వేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, మద్గుల్ చిట్టెంపల్లి ఎనిమిదవ వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అభ్యర్థి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల నుండి వస్తున్న విశేష స్పందనను చూసి,తమ విజయం పై వారు ధీమా వ్యక్తంచేశారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

-పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీరంగూడ డివిజన్ పరిధిలోని బీరంగూడ గుట్టపై గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు మహాశివరాత్రి జాతరకు తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని అధికారులకు సూచించారు. తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అలాగే ఆలయ పరిసరాలలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, భక్తులకు ప్రసాద వితరణ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి మహాశివరాత్రి జాతరను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిచిట్యాల అనంతరెడ్డి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇంటింటా విస్తృత ప్రచారం

– 7 వ వార్డు ప్రజల గెలుపు దిశగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిట్యాల అనంత్ రెడ్డి

– ఆదరిస్తున్న వార్డు ప్రజలు ప్రచారంలో ముందంజ



లోకల్ గైడ్ తెలంగాణ, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రతిష్ఠాత్మకంగా వికారాబాద్ మున్సిపాలిటీ లోని 7వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు ఓట్లు వేస్తామని ప్రజలు బహిరంగంగా ప్రకటించారు. ఇంటింటా ప్రచారం విస్తృతంగా చేశారు, 7వ వార్డులో చిట్యాల అనంతరెడ్డి గెలుపు కోసం వార్డు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడిస్తానని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో పలు పార్టీ ల అభ్యర్థుల నుంచి పోటీ చేసిన కౌన్సిలర్లను ఈ ఎన్నికల్లో ఓడిస్తామని వార్డు ప్రజలు కంకణం కట్టుకొని గెలుపు కోసం పనిచేస్తామన్నారు.ఈ వార్డులో కొత్త నాయకత్వాన్ని ఈ ఎన్నికల్లో గెలిపిస్తామని వార్డు ప్రజలు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు.7 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన చిట్యాల అనంతరెడ్డి అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరికీ తెలియజేశారు. ఆయన కు ఈ ప్రచారంలో తిరుగులేని ప్రజలు అందరూ తండోపతండాలుగా తరలివస్తున్నారు. కారు గుర్తుకే మన ఓటు అని వార్డులో విస్తృతంగా నినాదాలు చేశారు. ఆయన వార్డులో పర్యటించిన సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వార్డు ప్రజల సమస్యలను నా సమస్యలుగా భావించి ఎల్లవేళలా మీకు నా సేవ చేస్తానని మాట ఇస్తున్నాను. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని తమ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను. 7వ వార్డు ప్రజలు ఖరాఖండిగా వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిట్యాల అనంతరెడ్డి ప్రచారం ఎవ్వరు అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఎక్కడ చూసినా కూడా 7వ వార్డులో చిట్యాల అనంతరెడ్డి ప్రచారం పలు పార్టీలకు చుక్కలు చూపిస్తానన్నారు .ఆయన గెలుపు 7 వ వార్డులో గెలుపు ఖాయమని అందులో ఎలాంటి అనుమానం లేదన్నారు. ప్రజల కోసం ప్రజల మనిషిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనంత్ రెడ్డి సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు కష్టసుఖాలు తెలుసుకొని అందరికీ సమన్యాయం చేస్తానని ప్రజలకు మాట ఇస్తున్నాను. మా వార్డు ప్రజలకు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతానని అభివృద్ధి పథంలో ముందుకెళ్తానని ప్రజలు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నాను...ఈ సందర్భంగా కార్యకర్తలు మద్దతుదారులు డప్పు మోతల మధ్య ర్యాలీ నిర్వహించగా మహిళలు అభ్యర్థికి మద్దతు పలుకుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. తనని గెలిపిస్తే మాజీ ఎమ్మెల్యే ఆనంద్, సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని అభ్యర్థి తెలిపారు.

# అయ్యప్ప సొసైటీ కమాన్ వద్ద పొంగుతున్న డ్రైనేజ్

-తక్షణమే చర్యలు తీసుకోవాలి..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ కమాన్ వద్ద గత వారం రోజులుగా డ్రైనేజ్ పొంగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. డ్రైనేజ్ నీరు రోడ్డుపైకి వచ్చి నిల్వ ఉండటంతో పాటు, తీవ్ర దుర్వాసనతో కూడిన విష వాయువులు వ్యాపిస్తూ స్థానికుల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజ్ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. ప్రజలు రోజూ ఈ రహదారిని వినియోగించాల్సి ఉండగా, డ్రైనేజ్ పొంగడం వల్ల వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం పరిశుభ్రత, ప్రజారోగ్యం అంటూ ప్రచారాలు చేస్తోందని, కానీ వాస్తవంగా ఫీల్డ్‌లో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయని మల్లారెడ్డి పేర్కొన్నారు. తక్షణమే డ్రైనేజ్‌ను పూర్తిస్థాయిలో శుభ్రపరచి, శాశ్వత పరిష్కారం చూపకపోతే ప్రజలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అయ్యప్ప సొసైటీ పరిసర ప్రాంత ప్రజలకు ఈ డ్రైనేజ్ అందుబాటులోకి తీసుకురావాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ అధికారులను మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

# చేవెళ్ళ మున్సిపల్ 5వ వార్డులో మోడంపల్లి రాజు రామయ్యకు

-కత్తెర గుర్తుకే ఓటు వేసి గెలిపించాలి..తెలంగాణ రాజ్యాధికార పార్టీ

-రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్ ల మద్దతుతో



చేవెళ్ళ, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చేవెళ్ళ మున్సిపాలిటీ 5వ వార్డు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మోడంపల్లి రాజు రామయ్య ప్రజల ముందుకు వచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ ఆదేశాలతో రాష్ట్ర నాయకులు పటేల్ కృష్ణ, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకి, రంగారెడ్డి జిల్లా మీడియా ఇంచార్జ్ ప్రశాంత్ నేత, శ్రీకాంత్ నేత, రాష్ట్ర నాయకురాలు లలితా రాణిలతో కలిసి 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థి మోడంపల్లి రాజు రామయ్య మాట్లాడుతూ..వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా పాలనకు తీసుకెళ్లే నిజమైన ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల పాలన కోసం పనిచేస్తోందని, చేవెళ్ళ మున్సిపాలిటీలో 5వ వార్డు అభివృద్ధికి మోడంపల్లి రాజు రామయ్య సరైన అభ్యర్థి అని అన్నారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కొత్త బాట వేస్తామని తెలిపారు. పోలింగ్ వివరాలు:తేది:2026 ఫిబ్రవరి 11సమయం: ఉదయం 7:00 నుంచి సాయంత్రం 5:00 వరకుచేవెళ్ళ మున్సిపల్ 5వ వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై వేసి మోడంపల్లి రాజు రామయ్యను గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరారు.

# రైతుల భూమికి హద్దులతో భూఆధార్

కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట ఫిబ్రవరి 5: (లోకల్ గైడ్ ):భూములకు ఆధునిక సాంకే తికతో కచ్చితమైన హద్దులు, నిర్దిష్టమైన కొలతలు నిర్ణయిం చి రైతులకు భూ ఆధార్ ఇచ్చేందుకు ప్రభుత్వం భూముల రీ సర్వే చేపట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఇప్పటి వరకు గ్రామ పటాలు లేని సమస్యా త్మక గ్రామాలను గుర్తించి రీ సర్వే చేయాల్సి ఉంటుందని, ఆధునిక సాంకేతిక పరిక రాలతో భూమి సరిహద్దులు, కమతాలకు నిర్దిష్టమైన కొల తలు నిర్దేశించడం జరుగు తుందని ఆమె తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలో గుర్తించిన మూడు గ్రామా లలో రీ సర్వే కు సంబంధించి ఏ డీ సర్వే ల్యాండ్, తహ సీల్దార్లు, సర్వేయర్లతో కలెక్టర్ సన్నాహాక సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ వివాదాలు పెరగడంతో రైతు ల భూములకు నిర్దిష్టమైన కొలతలు చేసి భూ ఆధార్ ఇవ్వడం వల్ల వాటికి చెక్ పెట్టవచ్చని ప్రభుత్వం ఈ భూముల రీ సర్వే ను ప్రారం భించినట్లు పేర్కొన్నారు. రీ సర్వే లో భాగంగా జిల్లాలోని నారాయణపేట మండలం శేర్నపల్లి, నర్వ మండలంలోని జంగం రెడ్డి పల్లి, కొత్తపల్లి గ్రామాలను ఎంపిక చేసిందని చెప్పారు. ఎంపిక చేసిన శేర్నపల్లి గ్రామంలో 1567 ఎకరాలు, జంగం రెడ్డి పల్లి లో 1500 ఎకరాలు, కొత్తపల్లి గ్రామంలో 1167 ఎకరాల పూర్తి విస్తీర్ణం లో రీ సర్వే చేసి ఆయా గ్రామాలకు సరిహ ద్దులు ఏ శివార్లు, ప్రభుత్వ భూములు, రోడ్లు, భవనా లు,అటవీ, దేవాదాయ, శిఖం భూములను గుర్తించి పూర్తి స్థాయి మ్యాపులను రూపొం దించాల్సి ఉంటుందన్నారు. అయితే రీ సర్వే కంటే ముందు రోజు ఆయా గ్రామంలో టామ్ టామ్ వేయించాలన్నారు. ఆయా గ్రామాలలో గ్రామ సభ ఏర్పా టు చేసి ప్రజలకు రీ సర్వే గురించి అవగాహన కల్పించా లని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యాలయాల్లో పట్టదారుల వివరాల ప్రదర్శిం చాలన్నారు. సర్వేలో మొద ట భూములకు సరిహద్దులు నిర్ధారించి పహాణి ప్రకారం పట్టాదారులు, అనుభవ దారుల సమక్షంలో ప్రతి భూమికి సరిహద్దు లు,అక్షాంశాలు, రేఖాంశా లను గుర్తిస్తారని తెలిపారు. శుక్రవారం నుంచి ఎంపిక చేసిన ఆయా గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామ చందర్ నాయక్,సర్వే ల్యాండ్ ఏ.డీ. వేణు గోపాల్, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, నారాయణ పేట తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, సర్వేయర్లు పాల్గొన్నారు.

# బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం కర్ణాటక సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్



నారాయణపేట ఫిబ్రవరి 5 (లోకల్ గైడ్ ): పట్టణాల అభివృద్ధి కేవలం బిజెపి కి సాధ్యమని కర్ణాటక సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్ అన్నారు. నారాయణపేట మున్సిపా లిటీలో బీజేపీని గెలిపించా లని కోరారు.గురువారం నారాయణపేట మున్సిపాలిటీ లోని 17 వార్డు బిజెపి అభ్యర్థి కల్పన రఘు రామయ్య,22 వార్డు బిజెపి అభ్యర్థి నందు నామాజీ నీ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు ఈ సందర్భంగా పూట కో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నా రు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ద్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థి కృష్ణ నీ ఆదరించా లని గెలిపించాలని కోరారు.

# అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా బిజెపి మల్లేష్



నారాయణపేట ఫిబ్రవరి 5 (లోకల్ గైడ్ ):ఆదరించి గెలిపిస్తే అందుబా టులో ఉంటానని నారాయ ణపేట మున్సిపల్ 7వార్డు బిజెపి అభ్యర్థి డి.మల్లేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.వార్డులోనే ఉంటానని ప్రజల సాధక బాధలు తెలుసని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

# సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి



సత్తుపల్లి:లోకల్ గైడ్:సత్తుపల్లి: సత్తుపల్లి మున్సిపాలిటీ 4 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ (గ్రాండ్) మౌలాలి గారికి, 17 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చవ్వా స్వరూపరాణి గారి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న చైర్మన్ మువ్వా విజయబాబు ఎమ్మెల్యే డా మట్టా రాగమయి ఈ సందర్భంగా చైర్మన్ మువ్వా విజయబాబు ప్రసంగిస్తూ మన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అయిన రేషన్ కార్డ్స్, సన్నబియ్యం, డ్వాక్రా సంఘాల గురించి వివరించి, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపడుతుంది అని, మున్సిపాలిటీ లో భరి లో ఉన్న అభ్యర్థులను గెలిపించాలి అని తెలియచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి టౌన్ పార్టీ అధ్యక్షులు గాది చెన్నారావు , 4,17 వ వార్డ్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, మట్టా అభిమానులు పాల్గొనడం జరిగింది.

# అమీన్పూర్ డివిజన్ పరిధిలోని బండంకొమ్ములో

– హనుమంత్ రెడ్డి స్పోర్ట్స్ బాక్సింగ్ అండ్ కిక్ బాక్సింగ్ నూతన అకాడమీ ప్రారంభం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని బంధం కొమ్ములో హనుమంత్ రెడ్డి స్పోర్ట్స్ బాక్సింగ్ అండ్ కిక్ బాక్సింగ్ నూతన అకాడమీని పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డితో కలిసి అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు, మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు చౌటకురి బాలరెడ్డి, దాసు యాదవ్, చౌటకురి మహిపాల్ రెడ్డి, జ్ఞానేశ్వర్‌తో పాటు అకాడమీ సభ్యులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఇలాంటి అకాడమీలు ఎంతో ఉపయోగకరమని, బాక్సింగ్, కిక్ బాక్సింగ్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను వెలికితీయడంలో ఈ అకాడమీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

# ఒట్టేసి చెప్పు తల్లి ఓటు కారు గుర్తుకే వేస్తావని:మాజీ మంత్రి ఎర్రబెల్లి



తొర్రూర్ (లోకల్ గైడ్),తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ అభ్యర్థులతో కలిసి గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కొరకై ప్రతీ గడప గడపకు ప్రచారం నిర్వహించి ఓటర్ మహాశయులను ఓటును అభ్యర్థించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ సందర్భంగా ఓ మహిళ దగ్గరకు వెళ్ళి ఆ మహిళ చేతిలో చెయ్యేసి 'ఒట్టేసి చెప్పు తల్లి కారు గుర్తుకే ఓటేయ్యాలి..' అని ఓటును అభ్యర్థించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లితో తొర్రూరు మునిసిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,వార్డులవారిగా ఓటర్లు,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గోన్నారు.

# అక్కా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మీ వార్డు అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి:ఎమ్మెల్యే యశస్విని



తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతీ ఇంటిని సందర్శించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం,పట్టణాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని వివరించి,రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరి త్రాగునీరు, రహదారులు,డ్రైనేజీ,పారిశుధ్యంవంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వార్డుల అభివృద్ధికి అంకితభావంతో వార్డు అభ్యర్థులు పనిచేస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వార్డు సభ్యులు,యువజన నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత.



తొర్రూర్ (లోకల్ గైడ్)సెకండ్ షూటింగ్ బాల్ వరల్డ్ కప్ ఛాంపియన్షిప్ పోటీలో విజయంతో సొంతగడ్డకు వచ్చిన క్రీడాకారుడు తొర్రూర్ యాదవ ముద్దుబిడ్డ బొల్లు పవన్ యాదవ్ ని ఘనంగా శాలువతో సత్కరించి, ఘనంగా గజమాలతో స్వాగతం పలికిన పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,బొమ్మన బోయిన



రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని షూటింగ్ బాల్ వరల్డ్ కప్ విజేత బొల్లు పవన్ యాదవ్ ని స్వాగతించి వారికి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ విజయం యావత్ తెలంగాణకు గర్వకారణమని కొనియాడారు.ఇదే స్ఫూర్తితో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, పెద్దగాని సోమయ్య ,కొలుపుల శంకర్, బసనబోయిన ఐలమ్మ యాదవ్, ముద్దసాని సురేష్ ,రాజేష్ యాదవ్, కొలుపుల రామచందర్ యాదవ్, బొల్లు మురళి యాదవ్, యర్రం రాజు యాదవ్, దేగ ఉదయ్ కుమార్ యాదవ్, మధుగాని కుమార్ యాదవ్, మచ్చ దేవేందర్, మందపురి శ్రీధర్, మర్క రమేష్ బానోత్ సోమన్న, ఎండి బషీర్,పెద్ద సంఖ్యలో తొర్రూరు ప్రజలు, తొర్రూరు యాదవ మిత్రులు, క్రీడాభిమానులు ,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం టీజేఎంయూ లక్ష్యం - ఫౌండర్ అండ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్

టీజేఎంయూ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎండీ ఫస్సిద్దిన్ ఏకగ్రీవ ఎంపిక



ఖమ్మం : లోకల్ గైడ్ :తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని మంచికంటి భవన్‌లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీజేఎంయూ ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించి, ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎండీ ఫస్సిద్దిన్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, టీజేఎంయూ స్టేట్ లీగల్ అడ్వైజర్ గోరెంట్ల జానకి రామయ్య (ఎంఏ ఎల్ ఎల్ బీ) హాజరయ్యారు. వారికి రాష్ట్ర అధ్యక్షులు పూల బోకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. నేటి పరిస్థితుల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్, అక్రెడిటేషన్ వంటి సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. స్టేట్ లీగల్ అడ్వైజర్ గోరెంట్ల జానకి రామయ్య మాట్లాడుతూ, యూనియన్ సభ్యులకు ఏవైనా న్యాయ సమస్యలు ఎదురైతే అండగా నిలుస్తానని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే టీజేఎంయూ లక్ష్యమని, యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీజేఎంయూ స్టేట్ ఈసీ మెంబర్ సామల ప్రవీణ్, ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకట్రాజు సహా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# 10 వ వార్డులో విత్తృతంగా బిజెపి విశాలాక్షి వెంకట్రా ములు



నారాయణపేట ఫిబ్రవరి 4(లోకల్ గైడ్ ): నారాయణపేట మున్సిపాలిటీ లోని 10వ వార్డులో గురువారం బిజెపి అభ్యర్థి సిద్ది విశాలాక్షి వెంకట్రాములు విస్తృత ప్రచారం నిర్వహిం చారు.ఆదరించి గెలిపిస్తే అండగా ఉంటానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన.మున్సి పాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరా రు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావ చ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు .ప్రచారంలో బిజెపి నాయకులు పాండు, శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు

# అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ముందుకెళ్లాలి.

- పార్టీ ముఖ్య నాయకులకు రోహిత్ రెడ్డి దిశా నిర్దేశం.

- పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృత పర్యటన.



లోకల్ గైడ్/తాండూర్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 36 వార్డులకు సంబంధించిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దిశ నిర్దేశం చేశారు. గురువారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 3, 4, 5, 6వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలను కలిశారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి, బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు.. 3 వ వార్డు నిషత ఉన్నీసా, 4వ వార్డు అనూషా భాయి, 5 వ వార్డు ఇర్ఫానా బేగం, 6 వ వార్డు అనిల్ లను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ క్రమంలో వార్డుల్లో పలువురు ముఖ్య వ్యక్తుల నివాసాలకు వెళ్లి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.

# 8వ వార్డు లో కాంగ్రెస్ ప్రచారానికి అపూర్వ స్పందన

## ఆదరించి గెలిపిస్తే 8 వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా

వికారాబాద్ 8వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాకలి మల్లయ్య



(లోకల్ గైడ్ వికారాబాద్:వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాలు జోరుగా జరుగుతున్నాయి. అందులో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి చాకలి మల్లయ్య ప్రచారానికి అపూర్వ స్పందన వచ్చింది. వార్డులల్లో నెలకొన్న సమస్యలపై



క్షుణంగా ప్రజల అభిప్రాయాలతో . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మున్సిపాలిటీలో మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ లో సబండ వర్గాలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ విశ్వసిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో 8వార్డును రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా గడపగడప ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాకలి మల్లయ్య మాట్లాడుతూ... ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల కోసం పురోగతియే లక్ష్యంగా.. పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని. కాంగ్రెస్ పార్టీ తోనే సభండ వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి టేకుల బీడు తండాకు నాలుగు కిలోమీటర్ల బీట్ రోడ్డు వేయడం జరిగింది.ఇందిరమ్మ ఇల్లు సిసి రోడ్లు వేయడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క సిసి రోడ్ కూడా నిర్మించలేదు అండర్ డ్రైనేజీ కూడా నిర్మించలేదు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో వికారాబాద్ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎనిమిదో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి ఎనిమిదవ వార్డును అభివృద్ధి చేస్తామని అన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేయడానికి తను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కంకణం కట్టుకొని జననిరాజనం పలుకుతున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాకలి మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలోఎనిమిదవ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి సాయన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిహెచ్ రాములు, డి నరసింహులు , సిహెచ్ రవి, పాషా, రాకేష్,నర్సింలు, భీమయ్య, మేడిపల్లి నరసింహులు, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 10 వ వార్డులో విత్తృతంగా బిజెపి అభ్యర్థి విశాలాక్షి వెంకట్రాములు ప్రచారం

నారాయణపేట ఫిబ్రవరి 4 (లోకల్ గైడ్ ): నారాయణపేట మున్సిపాలిటీ లోని 10వ వార్డులో గురువారం బిజెపి అభ్యర్థి సిద్ది విశాలాక్షి వెంకట్రాములు విస్తృత ప్రచారం నిర్వహిం చారు.ఆదరించి గెలిపిస్తే అండగా ఉంటానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన.మున్సి పాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరా రు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావ చ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు .ప్రచారంలో బిజెపి నాయకులు పాండు, శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల్లో ప్రమాద ప్రదేశాల గుర్తింపు ఎలా?



న్యూఢిల్లీ :లోకల్ గైడ్:న్యూఢిల్లీ: జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి గుర్తింపు, నివారణ చర్యలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్‌లో కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను ఏ ప్రమాణాలతో గుర్తిస్తున్నారని, వాటిపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు. దీనికి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వాల నివేదిక ఆధారంగా ప్రమాద బ్లాక్ స్పాట్లు జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేల్లో ప్రమాద ప్రదేశాల గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందే రోడ్డు ప్రమాద నివేదికల ఆధారంగా చేపడుతున్నట్లు తెలిపారు. మరణాలు లేదా తీవ్ర గాయాలకు దారితీసే నిర్దిష్ట సంఖ్యలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను ప్రమాద బ్లాక్‌స్పాట్లుగా గుర్తిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రమాదాల సమగ్ర సమాచారం కోసం ఈ-డీఏఆర్..సమాచారాన్ని సమగ్రంగా సేకరించి విశ్లేషించేందుకు ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్' (ఈ డీఏఆర్) వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ఈ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా ప్రమాదాల డేటాను ఒకే వేదికపై సేకరించి విశ్లేషించడం సాధ్యమవుతుందని చెప్పారు. దీని ఆధారంగా ప్రమాద ప్రదేశాల గుర్తింపు, నివారణ చర్యల అమలు, తీసుకున్న చర్యల పర్యవేక్షణతో పాటు ప్రమాదాలకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని వివరించారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో గురువారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య తెలిపారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు ఆయన చెప్పారు. ప్రజలలో భద్రతాభావాన్ని పెంపొందించడం, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం, శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజలందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య కోరారు.

# జనగామ పట్టణంలో సమస్యలతో మరుగున పడుతున్న కులవృత్తులు



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ):- జనగామ పట్టణ కేంద్రంలో కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న విశ్వకర్మ మనుమయులు ఈరోజు తమ సమస్యలపై ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపుల యజమానులతో చర్చలు జరిపి తమ హక్కులను సాధించుకున్నారు వివరాల్లోకి వెళితే పట్టణంలోని కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దిగోజు సాంబాచారి ఆధ్వర్యంలో పట్టణంలో పనిచేస్తున్న విశ్వకర్మలు యూపీవీసీ డబ్ల్యూపీసి మెటీరియల్ తో పనులను కోల్పోయి అవస్థలు పడుతున్న తరుణంలో కొద్దో గొప్పో గా ఉన్న పనులను కూడా ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యజమానులు తమ వస్తువులను అమ్ముకోకుండా పనులు కూడా మేమే చేయిస్తామని కార్పెంటర్ వృత్తిదారుల పొట్ట కొడుతున్నారు ఎన్నో రోజులుగా జరుగుతున్న ఈ పరిణామాన్ని గ్రహించిన కార్పెంటర్ సంఘం పెద్దలు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని మా యొక్క కులవృత్తి అయినటువంటి పనుల్ని మీరు ఎలా చేస్తారు అని షాపుల యజమానులతో సమావేశమై తరతరాలుగా వస్తున్న మా కులవృత్తులను మీరు ఎలా చేస్తారని గట్టిగా వారితో వాదించి తమ వృత్తి పనులు వేరే వాళ్ళు చేయడానికి వీలు లేదని... తరతరాలుగా వంశపార్యం పర్యంగా వస్తున్న మా వృత్తిని ఎవరు చేయకూడదు అని ఒప్పందం కుదుర్చుకొని చివరకు షాపు యజమానులతో మేము ఇకపై మీ పనులు చేయమని వాగ్దానం తీసుకున్నారు ఇకపై మా వృత్తి మేమే చేసుకుంటామని మీ షాపులో ఉన్నటువంటి సామానులు మీరు అమ్ముకోవాలి కానీ పనులు చేయొద్దని వారితో చెప్పి ఒప్పందం చేసుకుని పనులు లేక ఇబ్బంది పడుతున్న తోటి కార్పెంటర్లకు మంచి పరిష్కారం చేశారని వచ్చిన పెద్దలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మనుమయ సంఘం గౌరవ అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, పట్టణ ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, ప్రధాన కార్యదర్శి యాసోజు నాగరాజు, కోశాధికారి సాతెల్లి రాజు, యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, కాసోజు సంతోష్ ముమ్మాడి గణేష్ మరియు షాపు యజమానులు ఇంకా కార్పెంటర్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మృతుడు చిన్న పాక బిక్షం కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం



తొర్రూర్ (లోకల్ గైడ్)రాయపర్తి మండల పరిధిలోని సన్నూరు గ్రామానికి చెందిన చిన్నపాక బిక్షం ఇటీవల అనారోగ్యానికి గురై మరణించగా ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు హనుమాన్ల యశస్విని రెడ్డి, టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాను సారం సన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండాల యాకయ్య, నాయకులు చిన్నపాక సుధాకర్ లు బుధవారం మృతుని కుటుంబానికి చేరో 25 కేజీల బియ్యం చొప్పున 50కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చిన్నపాక సుధాకర్ మాట్లాడుతూ గతం లో సన్నూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పోటీచేశానని, ఓటమి పాలైన ప్రజాసేవ పై ఉన్న మక్కువను విడవలేక గ్రామం లో ఏ శుభాకార్యం జరిగిన, మరే ఇతర కార్యాలకైనా ఆర్థిక, వస్తు రూపేనా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నానన్నారు. భవిష్యత్తు లో కూడా ప్రజలకు ఏ కష్టం వచ్చిన కూడా సహాయ సహకారాలు అందించేందుకు సిద్దంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు చిన్నపాక ఎల్లయ్య, వార్డు మెంబర్లు పెదగాని నాగరాజు, చిన్నపాక రేణుక రాజు, గడ్డమీది శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 28వ వార్డులో కే. సునీతా రాణికి మహిళల నుంచి విశేష స్పందన



జనగామ జిల్లా లోకల్ గైడ్,జనగామ మున్సిపాలిటీ 28వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఫుట్బాల్ గుర్తుతో పోటీ చేస్తున్న కే. సునీతారాణికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సునీతారాణికి స్థానిక మహిళలు ఆత్మీయ స్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలియజేస్తున్నారు.ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.ప్రచారం ప్రతి రోజు మరింత ఊపందుకుంటుండగా, ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ సునీతారాణికి బలమైన మద్దతు ప్రకటిస్తున్నారు.

# వృత్తి ధర్మం చాటుకున్న పోలీసులు

-పోయిందనుకున్న హ్యాండ్‌బ్యాగ్‌ను గుర్తించి అప్పగింపు

-పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధానో పాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ, అధికారిక కార్యక్రమంలో భాగంగా జగద్గిరిగుట్ట పరిధిలోని గాంధీ హైట్స్ వద్ద స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో తన హ్యాండ్‌బ్యాగ్‌ను పోగొట్టుకున్నారు. బ్యాగ్‌లో మొబైల్ ఫోన్ ఉండటంతో యూపీఐ ద్వారా తన బ్యాంక్ ఖాతాలోని నగదు దుర్వినియోగం అవుతుందేమోనని ఆమె తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయమై ఆమె జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట క్రైమ్ విభాగం పోలీసులు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తక్కువ సమయంలోనే హ్యాండ్‌బ్యాగ్‌ను గుర్తించి బాధితురాలికి అప్పగించారు.బ్యాగ్‌లోని మొబైల్ ఫోన్‌తో పాటు నగదు, ఇతర విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉండటంతో బాధితురాలు సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి తనకు సహాయపడిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఆమె హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా అవగాహన కల్పించాలి

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు.... వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05(లోకల్ గైడ్ న్యూస్): గురువారం రోజున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమావేశపు మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికలను ప్రభుత్వము నిర్దేశించిన ప్రకారము సేవలందించి ఆన్లైన్లో నమోదు చేయాలని కోరరు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సమన్వయముతో పనిచేసి ఫలితాలు రాబట్టాలని, ఎవరైనా సమయపాలనను పాటించకుంటే వారి పైన పై అధికారులకు నివేదికలు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు . డాక్టర్ ప్రకాష్ డిప్యూటీ డిఎంహెచ్వో నర్సంపేట మాట్లాడుతూ జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. త్వరలో క్యాన్సర్ వ్యాధి రాకుండా 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వవలసిన వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడానికి వెంటనే ప్రారంభించాలని అన్నారు .డాక్టర్ సయ్యద్ ఇఫ్తార్ అహ్మద్ సంక్రమిత అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి వారిలో ఉన్న అసంక్రమిత వ్యాధుల ను గుర్తించి తగిన పరీక్షలు చేసి చికిత్సలు అందించి ఆన్లైన్లో నమోదు చేయాలని తెలియజేశారు. వైద్యాధికారులు వారికి సంబంధించిన సిబ్బంది నీ ప్రోత్సహించి టార్గెట్ ను మార్చి 31 వరకు పూర్తి చేయాలని తెలిపారు. డాక్టర్ ప్రసన్నలక్ష్మి మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి అందించవలసిన సేవలు అందించి మాతా శిశు మరణాలు లేకుండా చూడాలని అన్నారు. జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా గర్భవతి పేరు నమోదు చేసుకున్న వెంటనే వారు ప్రసవించే వరకు అందించవలసిన సేవలను గుర్తించి సేవలందించాలని అలాగే ఎవరు కూడా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా అవగాహన కల్పించాలని అలాగే ప్రోత్సహించిన వారికి గర్భక్త లింగ నిర్ధారణ చేసిన వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు.డాక్టర్ సరిత క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారిని ప్రతి ఒక్కరిని గుర్తించి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించి క్షయ వ్యాధి లేకుండా జిల్లాను ముందు వరుసలో ఉంచడానికి ప్రయత్నం చేయాలని కోరినారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ ఎన్ సి డి డాక్టర్ సత్యేంద్రనాథ్, టిబి కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సి, ఇమ్మైజేషన్ కన్సల్టెంట్ శ్రీ డేవిడ్ దామెర వారి వారి ప్రోగ్రాముల పైన ప్రజెంటేషన్ చేసి తగిన సూచనలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోలిపూర్ బీఆర్ఎస్ గెలుపు ఖాయం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

## బీఆర్ఎస్ లో చేరిన సోలిపూర్ గ్రామస్థులు



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ మున్సిపాలిటీ 5వ వార్డు సోలిపూర్ లో బీఆర్ఎస్ విజయం ఖాయమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం రోజున పట్టణంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో చేరుతున్న నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ కుటుంబంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదవ వార్డు అభ్యర్థి అశ్విని ప్రవీణ్ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమాన్ని గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కావలి సురేష్ చీపిరి సురేష్, హరీష్, మహేందర్, శ్రీశైలం, కావలి వెంకటేష్, గడ్డం నవీన్, పి. విష్ణు శేఖర్, వై. మహేష్, శ్రీధర్, కావలి మల్లేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంఛార్జీ బైకని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ పెంటనోళ్ళ యాదగిరి, మాజీ ఎంపిటీసీ వెంకటేష్ గౌడ్, నాయకులు అంజనేయులు గౌడ్, దూలయ్య, రమేష్ యాదవ్, నందు యాదవ్ చందర్ నాయక్, వెంకటేష్ కిషన్ నాయక్, సోమ్లా నాయక్, నర్సింలు యాదవ్, మంగ్య నాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అభివృద్ధి చేశాం... మరోసారి ఆశీర్వదించండి

ఇంటింటికి నల్లా నీళ్లు ఇచ్చాము

సిసి రోడ్లు ఏర్పాటు చేశాం

అందరికీ అందుబాటులో ఉన్నాము

మంచి మనస్సుతో ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటెయ్యండి

రెండో వార్డు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

రెండవ వార్డు అభ్యర్థి చెట్ల నర్సింహులును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

ఓటర్ల నుంచి అపూర్వ స్పందన రావడంతో సంతోషం వ్యక్తం చేసిన అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)గత బీఆర్ఎస్ పాలనలో షాద్ నగర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, మేము చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తుందని, మరో మరో బీఆర్ఎస్ అభ్యర్థులను మంచి మనస్సుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీలోని రెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి చెట్ల నరసింహులుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించిన అనంతరం మాట్లాడారు. వేసవికాలం వచ్చిందంటే మంచినీళ్ల కోసం అల్లాడిన ప్రజలకు ఇంటింటికి మంచినీళ్లనిచ్చి, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని, కాలనీలలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను పూరిస్తాయిలో పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేశామని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ పని చేసే నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని, చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నర్సింహులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో బీఆర్ఎస్ పార్టీఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, లింగారెడ్డిగూడ, నాగులపల్లి, రాసమల్లగూడ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రెండవ వార్డు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వతంత్ర అభ్యర్థి.



నారాయణపేట ఫిబ్రవరి 5లోకల్ గైడ్:నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ1 వ వార్డు స్వతం త్ర అభ్యర్థి బుగ్గప్ప పోటీ నుంచి తప్పుకున్నారు. పోటీ నుంచి తప్పుకుని డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ లో చేరారు.కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇస్తామని ప్రకటించారు.

# ఆదరించండి అండగా ఉంటా... అభివృద్ధి చేస్తా బిజెపి బి.కృష్ణ



నారాయణపేట ఫిబ్రవరి 4లోకల్ గైడ్: ఆదరించి గెలిపిస్తే అండగా ఉంటానని అభివృద్ధి చేస్తానని నారాయణపేట మున్సిపల్ 9 వ వార్డు బిజెపి అభ్యర్థి బి.కృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం వార్డులో బిజెపి నాయకులు ఆశప్ప,బాబుతడితరులతో లతో కలిసి ఇంటింటి ప్రచారంనిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరా రు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావ చ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శు ద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

# జోరుగా ఎన్నికల ప్రచారం అందరి ద్రుష్టి కాంగ్రెస్ పైనే

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ



లోకల్ గైడ్ కేశంపేట:షాద్ నగర్ మున్సిపల్ 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటం భాగ్యలక్ష్మి గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. 28వ వార్డు సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా తాగునీటి సమస్య, డ్రైనేజ్, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు. ఈ ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలీం సఖిబ్, కబీర్ అహ్మద్, జాఫర్ ఖాన్, దేవయ్య, కత్తి చంద్రశేఖర్ అప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత, రవి, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, వీర్లపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు,విఘ్నేష్ రెడ్డి, బీసీ సేన నాయకులు జలజ, శ్రవంతి రాజ్, మరియు కాలనీవాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాలనీ మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## 9 వ వార్డు బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించండి

మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వందశాతం కేంద్ర ప్రభుత్వ నిదులే

షాద్ నగర్ మున్సిపాలిటీ 9 వ వార్డు బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ కు మద్దతుగా

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 9 వ వార్డు బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్ కు మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిజెపి కి ఓటు వేసి ప్యాట అశోక్ ను గెలిపించాలని 9 వ వార్డు ఓటర్లను కోరడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వంద శాతం కేంద్రం నిదులే కాబట్టి ఇక్కడ బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు.అందరికి అవకాశం ఇచ్చారు ఈసారి అశోక్ కు అవకాశం ఇచ్చి దీవించాలని అన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీ అయినప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సున్నా అని అన్నారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైపల్యాలను ఓటర్లకు వివరిస్తూ నరేంద్రమోదీ గారి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి కమలం పువ్వు పై ఓటు వేసి అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించి 9 వ వార్డును అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో అభ్యర్థి ప్యాట అశోక్,బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, అశోక్ గౌడ్, అండాపురం నర్సింహా గౌడ్, చేగు సుధాకర్ అప్ప, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, సర్పంచ్ బోయ అశోక్,అత్తాపురం మహేందర్ రెడ్డి, ఎదిర రాజు, పిట్టల సురేష్,మోటే శ్రీనివాస్, రణదీర్ గౌడ్, ఉప సర్పంచ్ ఇస్నాతి గంగాదర్,అనిల్ కుమార్ గౌడ్,కుడుముల బాల్ రాజ్,నాగరాజు చారి, శివారెడ్డి,సూర్య నాయక్,శివలింగం, కావలి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, మల్ చలం రాము, పుట్నాల సాయి కుమార్, ఎ నర్సింహా, గణేష్ నాయక్, కడావత్ రాజు నాయక్,దినేష్ రెడ్డి,వంశీ,మరాఠి సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## పేకాట స్తావరం పై దాడి, నలుగురు వ్యక్తుల అరెస్ట్



తుర్కపల్లి ,ఫిబ్రవరి 5( లోకల్ గైడ్ )తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామ శివారులోని ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తక్యుద్దిన్ తెలిపారు. మాదాపురం గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు స్థావరానికి వెళ్లి భూక్య మంగ్య, లకావత్ రమేష్, చిలుకూరి వెంకటేష్, యాట రవి లను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు .వారి వద్ద నుండి 9140 రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా పేకాట ఆడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడినట్లయితే చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి ....జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

ఫిబ్రవరి నెలాఖరుకు సీవరేజ్, టాయిలెట్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

ఔట్ పేషెంట్ సేవలు మెరుగ్గా అందించేందుకు ముగ్గురు డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం

ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో ఆసుపత్రి సిబ్బంది హాజరు




ఖమ్మం :లోకల్ గైడ్:ఖమ్మం జనరల్ ఆసుపత్రి ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో గురువారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి పని తీరు, ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఆసుపత్రి వైద్య అధికారులు, మున్సిపల్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఖమ్మం ఆసుపత్రిలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ పద్ధతిలో వెంటనే మార్పు రావాలని కలెక్టర్ హెచ్చరించారు. రెండు వారాలకు ఒకసారి ఆసుపత్రి పని తీరుపై ఖమ్మం మున్సిపల్ కమీషనర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రిలోని 10 స్పెషల్ రూమ్ మరమ్మత్తు పనులు మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా చేపట్టి 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో వినియోగించేందుకు జిజిహెచ్ వద్ద 5 లక్షల రూపాయలు నిరంతరం అందుబాటులో పెడతామని, ఏ విభాగంలో నైనా వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం ఉంటే, వెంటనే కొనుగోలు చేయాలని, ఆసుపత్రిలో కోటి 65 లక్షలతో చేపట్టిన టాయిలెట్స్ లను రాబోయే నెల రోజుల వ్యవధిలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. టాయిలెట్స్ నిర్మాణంతో పాటు వాటి నిర్వహణకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ. లను నియమించి పాలన వ్యవహారాలు వారికి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. ఎం.సి.హెచ్. లోని సీవర్ లైన్స్, టాయిలెట్స్ పనులు ఫిబ్రవరి నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఓపి రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓపి కోసం 3 డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, 7 రోజుల్లో లిఫ్ట్ పని చేయాలన్నారు. ఆసుపత్రి అవసరాల కోసం ప్రస్తుత వాటర్ సంప్ సరిపోవడం లేదని, మరో 200 కేఎల్ సామర్థ్యంతో కూడిన సంప్ నిర్మించాలని అన్నారు. వర్షా కాలం ముందే ఆసుపత్రి భవనం నుండి ఎక్కడా వాటర్ లీకేజి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎస్.టీ.పి. పెండింగ్ నిర్మాణ పనులను మరొక కాంట్రాక్టర్ తో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన ఫైర్ సేఫ్టీ పనులు, సిసి కెమెరాల ఏర్పాటు మార్చి 15 నాటికి ఏర్పాటు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఆసుపత్రి వద్ద రోడ్డు పై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన భద్రత ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అంతర్గత రోడ్లు, ఫుట్ పాత్ తో సహా నిర్మాణ పనులు చేపట్టి నెలాఖరు వరకు పూర్తి చేయాలని అన్నారు.నెలకు 55 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో ఆశించిన స్థాయిలో పారిశుద్ధ్యం ఉండటం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పని తీరు సరిగ్గా లేదంటూ సంబంధిత ఏజెన్సీలకు నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం పని తీరు ఇంప్రూవ్ కాని పక్షంలో సదరు ఏజెన్సీ రద్దు చేయాలని డీఎంఈకు లేఖ రాయాలని అన్నారు. ఆసుపత్రిలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో పారిశుద్ధ్య సిబ్బంది హాజరు నమోదయ్యేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎఫ్.ఆర్.ఎస్. హాజరు రిపోర్ట్ ఆధారంగా పారిశుద్ధ్య సిబ్బందికి సంబంధించి జీతాలు చెల్లింపు చేయాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 11 నాటికి బయో మెడికల్ ఇంజనీర్ తాత్కాలికంగా నియామకం చేపట్టాలన్నారు. ఆసుపత్రి కోసం అవసరమైన సామాగ్రి కొనుగోలుకు అందించిన ప్రతిపాదనలు ఫాలో అప్ చేస్తూ త్వరగా ఆసుపత్రికి చేరేలా చూడాలని, టిఫ్ఫా స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత 3 నెలలుగా జనరల్ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. అత్యంత క్లిష్టమైన హై రిస్క్ కేసులను గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేసిన తర్వాత ఆ కేసులను ఫాలో అప్ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, మునిసిపల్ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, వివిధ విభాగాల వైద్య అధికారులు, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతీయ స్థాయికి ఎంపికైన “త్రివేణి“ ప్రాజెక్టు

( ఖమ్మం లోకల్ గైడ్ ) ప్రాంతీయ స్థాయికి ఎంపికైన “త్రివేణి“ ప్రాజెక్టు పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధికై విద్యార్థులు అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన విప్రో ఎర్థియన్ )2025-26 ప్రాంతీయ స్థాయి గుర్తింపు కార్యక్రమం , నాంపల్లిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో అత్యంత ఉత్సాహంగా జరిగింది సిపిఆర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ విప్రో ఫౌండేషన్ మరియు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల, ఖమ్మం విద్యార్థులు “బయోడైవర్సిటీ“ అనే అంశం మీద చేసిన అద్భుతమైన కృషికి ఈ విజయం దక్కింది మరియు వీరి యొక్క ప్రాజెక్టు ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం. ఈ విజయానికి సంబంధించి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ప్రాంతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని , వీరు భవిష్యత్తులో ఎన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ్రా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పిల్లలు ఇట్లాంటి కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారని, ఈ ప్రాజెక్టు సంబంధించి గైడ్ టీచర్ దార్ల ప్రియాంక, మరియు విద్యార్థిని విద్యార్థులు.వనిషారెడ్డి, లక్ష్మి , సుస్మిత ూా కార్తీక లను అభినందించారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధాన అతిధులు అయినటువంటి హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రోహిణి, ట్రూజదీ నుండి డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్, ూజజు=ు నుండి శ్రీ మధుసూదన్ రెడ్డి మరియు జూ=జుజుజ ప్రతినిధి కే వెంకటరత్నం తదితరులు




పాల్గొని విజేతలను అభినందించారు.. పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర అభివృద్ధికై విద్యార్థులు అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన విప్రో ఎర్థియన్ 2025-26 ప్రాంతీయ స్థాయి గుర్తింపు కార్యక్రమం , నాంపల్లిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో అత్యంత ఉత్సాహంగా జరిగింది సిపిఆర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ విప్రో ఫౌండేషన్ మరియు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల, ఖమ్మం విద్యార్థులు “బయోడైవర్సిటీ“ అనే అంశం మీద చేసిన అద్భుతమైన కృషికి ఈ విజయం దక్కింది మరియు వీరి యొక్క ప్రాజెక్టు ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం. ఈ విజయానికి సంబంధించి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ప్రాంతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని , వీరు భవిష్యత్తులో ఎన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ్రా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పిల్లలు ఇట్లాంటి కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారని, ఈ ప్రాజెక్టు సంబంధించి గైడ్ టీచర్ దార్ల ప్రియాంక, మరియు విద్యార్థిని విద్యార్థులు ూా.వనిషారెడ్డి, లక్ష్మి , ఆరాధ్య,,సుస్మిత కార్తీక లను అభినందించారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధాన అతిధులు అయినటువంటి హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రోహిణి, ట్రూజదీ నుండి డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్,నుండి శ్రీ మధుసూదన్ రెడ్డి మరియు జూ=జుజుజ ప్రతినిధి కే వెంకటరత్నం తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు..

# స్కూల్స్ విద్యలోనే బాలికలకు మెచ్యూరిటీపై అవగాహన కల్పించాలి

పీరియడ్ టైం గమనించి ఉపాధ్యాయులు వారికి ఉచితంగా పిరియడ్ ప్యాడ్స్ అందించాలని గర్ల్ష్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రోహిణి నాయుడు డిమాండ్ చేశారు




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 05 (లోకల్ గైడ్ ప్రతినిధి)స్కూల్స్ విద్యలోనే బాలికల మెచ్యూరిటీపై అవగాహన కల్పించి వారి యొక్క పీరియడ్ టైం లోనే సరైన విధంగా గమనించి ఆ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వారికి ఉచితంగా అక్కడే పిరియడ్ ప్యాడ్స్ అందించాలని గర్ల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రోహిణి నాయుడు డిమాండ్ చేశారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత పై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీరియడ్స్ పైన అవగాహన కల్పించాలని స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఆమె కోరారు సుప్రీంకోర్టు పీరియడ్ పైన మార్గదర్శకలో ఆదేశించిందని వాటి అమలుకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె అన్నారు బాలికల్లో అవగాహన లేక పీరియడ్స్ టైం లో విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్నారని వారి పట్ల అవగాహన కల్పిస్తే చైతన్య వంతులు అవుతారని ఆమె చెప్పారు జస్వంత్ దివాకర్ ఐఆర్టిఎస్ అధికారి మాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రతపై విద్యార్థుల అవగాహన కల్పించాలని అన్నారు పీరియడ్స్ విషయంలో ప్యాడ్స్ లేక బీద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని ప్రభుత్వం చర్యలు తీసుకొని వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని ఉచితంగా ప్యాడ్స్ అందజేయాలని కోరారు అంజలి మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు రోహిణి నాయుడు మంచిగా నిర్వహిస్తున్నారని సందేశం విద్యార్థులకు వెళ్ళవలసిన అవసరం ఉందని అన్నారు సుహాసిని మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యవంతులు చేయాలని అన్నారు అయిస్టర్ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు షిండే సునీల్ మాట్లాడుతూ స్కూలు విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు 4000 మంది విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు డాక్టర్ పూజ మాట్లాడుతూ ఆరోగ్య విషయంలో హార్మోన్స్ విషయంలో ప్రజలను చైతన్యవంతులు చేస్తూ విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు విషయంలో హెల్త్ ప్యాడ్ విషయంలో అవగాహన లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో బాత్రూంలో మంచినీటి సదుపాయాలు కల్పించాలని కోరారు చాలామంది పేద విద్యార్థుల్లో ప్యాడ్స్ విషయంలో అవగాహన లేదని హెల్త్ సరిగా ఉన్న వారి విషయంలో అవగాహన కల్పించవలసిన అవసరం ప్రభుత్వం పై ఉందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## ఆయిల్ ఫాం సాగుకు రైతులను ప్రోత్సహించాలి



నారాయణపేట ఫిబ్రవరి 5:(లోకల్ గైడ్ ప్రతినిధి)నారాయణపేట జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమా వేశం హాల్లో ఏఈవోలతో ఏర్పాటుచేసిన ఆయిల్ ఫామ్ సాగు సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆయిల్ ఫాం సాగు చేయాలని నిర్ణయిం చిందని తెలిపారు. జిల్లాలో 3500 ఎకరాలు ఆయన ఆయిల్ పామ్ సాగు చేయ డానికి టార్గెట్ నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఏఈఓ 25 ఎకరాలు టార్గెట్ పెట్టు కొని రైతులచే ఆయిల్ పాం సాగు చేయించాలని తెలి పారు. రైతులకు ఆయిల్ పంట సాగుపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సర్పంచులకు కూడా ఈ పంట పట్ల అవగాహన కల్పించాలన్నారు. వారం వారం ఎలాంటి ఫలితాలు వస్తున్నాయి నమోదు చేసుకొని ఆయిల్ పామ్ పంట వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈఏడాది టార్గెట్ పూర్తికానందున కలెక్టర్ వ్యవసాయా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారైనా టార్గెట్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని నర్వ మక్తల్ మాగనూరు కృష్ణ మరికల్ ధన్వాడ నారాయణపేట దామరగిద్ద ఊట్కూరు గుండు మాల్ కొత్తపల్లి కోస్గి మద్దూర్ మండలాల్లో ఆయిల్ ఫాం సాగు చేయడానికి వీలుంటుందని ప్రతి ఏ ఈ ఓ రెండు వారాలలో ఆయిల్ పాం పంటను రైతులు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ హార్టికల్చర్ అధికార సాయిబాబా , ఆయిల్ పేడ్ అధికారులు కో-ఆపరేటివ్ అధికారులు ఆంజనేయులు,ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ: డాక్టర్ వినీత్



నారాయణపేట ఫిబ్రవరి 5:(లోకల్ గైడ్ ప్రతినిధి) నారాయణపేట జిల్లాలో 4 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నేప థ్యంలో ఎన్నికల ప్రక్రియను పూర్తిగా శాంతియుతంగా, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో అమలులో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహా యింపులు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, లౌడ్‌స్పీకర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం నేరమని తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు, కుల, మత, వర్గ విభేదాలు సృష్టించే వ్యాఖ్య లు, తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి, అరెస్టులు కూడా చేయబడతాయని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడి యా వేదికగా జరుగుతున్న ఎన్నికల నిబంధనల ఉల్లంఘ నలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ బందోబస్తును భారీగా పెంచామని, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బల గాలను మోహరించామని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సహించబో మని, పరిస్థితిని పూర్తిగా నియంత్రణలో ఉంచుతామని హెచ్చరించారు. ఎన్నికల సమ యంలో చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తుల పై రాజకీయ పార్టీలు లేదా వారి అనుచరులపై ఎటువంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా ఎస్పీ అన్నా రు. ప్రజలు ఎలాంటి అను మానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాల ని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.

## కాంగ్రెస్ పని ఖాతం...బిజెపి తోనే భవిష్యత్తు.

### ఎంపీ డి కే.అరుణ పేట జిల్లాలో బిజెపి రోడ్ షో సక్సెస్



నారాయణపేట ఫిబ్రవరి 5(లోకల్ గైడ్ ప్రతినిధి) రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని బిజెపి తోనే భవిష్యత్తు అని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు.గురువారం నారాయణపేట జిల్లాలో మద్దూరు,నారాయణపేట మున్సిపాలిటీలో నిర్వహించిన రోడ్ షో లు సక్సెస్ అయ్యాయి.రోడ్డు షోలో ఎంపీ మాట్లాడుతూ



దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్నదని రాష్ట్రంలో గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన ఏమాత్రం అభివృద్ధి జరగలేదన్నారు.నారాయణపేట,మద్దూర్ పట్టణాలు అభివృద్ధి కావాలంటే పెద్ద ఎత్తున నిధులు వేస్తే తప్ప అభివృద్ధి కాదన్నారు. బీజేపీ నీ గెలిపిస్తే కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చుకుందము అభివృద్ధి చేసుకుందామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద పైసా లేదు.వృద్ధులకు 4వేల పెన్షన్ అన్నారు రాలేదు.18 ఏళ్లు దాటిన మహిళలకు 2500 రూపాయలు ఇప్పటికి ఇవ్వడం లేదు అని దెప్పి పొడిచారు.ఇందిరమ్మ ఇండ్లు రావాలంటే.. కాంగ్రెస్ కి ఓటువేయాలని భయపెడుతున్నారనీ ఆరోపించారు.ఎన్ని ప్రజలను సార్లు మోసం చేస్తారనీ ప్రశ్నించారు.సీఎం అయితే పాలమూరు బాగుపడు తుందని ఎమ్మెల్యేలను గెలిపించారు రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగిందనీ నిలదీశారు.కేసీఆర్ అప్పులు చేసి పోయాడు.. ఖజానా ఖాళీ అయ్యిందని చెబుతు న్నారు.ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్తితి తెలియ దా..?అని ప్రశ్నించారు. కాంగ్రె స్ జుటా మాటలు నమ్మకండి అని..బీజేపీ అప్పుడే చెప్పిందన్నారు.కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలు నమ్మి ఓటు వేస్తే.. ప్రజలను చేశారనీ విమర్శించారు.కేంద్ర ప్రభు త్వం తక్కువ వడ్డీకి చిరు వ్యాపారులకు రుణాలు అందజేస్తుందనీ ఉపాధి కల్పించిందన్నారు.మతాల మధ్య కాంగ్రెస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుంద న్నారు.ఊర్లలోహిందూ,ముస్లిం బేధాలు ఉండవు.. అంద రం ఒక్కటే అనే భావ నలో మనం ఉంటాంకానీ రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందనీ విమర్శించారు.అఖండ భార తదేశంలో హిందూ, ముస్లిం,క్రిస్టియన్, సిక్కు అందరూ ఒక్కటే అని ప్రధాని మోదీ పని చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృ ద్ధి చెందినప్పుడే వికసిత్ భారత్ సాధ్యం అవుతుందనీ కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పని చేస్తుందన్నారు.నారాయణపేట మద్దూర్ మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు.కేంద్రం నిధులతో డ్రైనేజీ,సీసీ రోడ్లు అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం ఎవరు ఆపలేరన్నారు.అభివృద్ధి కి ఎంపీగా అండగా నిలుస్తా నని భరోసా ఇచ్చారు.బీజేపీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.రోడ్ షో లో కర్ణాటక సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్,బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,రతంగ్ పాండురెడ్డి,ప్రతాప్ రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ జిల్లా,పట్టణ నాయకులు,బిజెపి అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు సిద్ధం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో భద్రకాళి మాఢవీధుల కాలనీవాసులు, అధికారులతో కలెక్టర్ సమీక్ష,హనుమకొండ: భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి



సిద్ధంగా ఉన్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న వారు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని, కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సహకరిస్తున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ప్రయోజనాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, మైనింగ్ ఏడి రవిశంకర్, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళ్ళు అర్పించిన పలువురు నేతలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 5 : కారేపల్లి మండలం వెంకట్యా తండా గ్రామ పంచాయతీ బల్లునగర్ తండలో దశ దిశ కర్మకు హాజరైన సింగరేణి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్. ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన భానోత్ మాన్ సింగ్ చిత్రపటాన్ని పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మ శాంతి చేకూర్చాలని కోరారు. ఇ దశ దిశ కర్మకు హాజరైన వారి తోటి నాయకులు వాంకుడోత్ గోపాల్, వాంకుడోత్ మాజీ సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ రమేష్, బానోత్ మంగ్య, డీ టీ జమ్లా నాయక్, భూక్య డీలర్ నారాయణ, బానోత్ వెంకట్రాం, గుగులోత్ శ్రీను, గుగులోత్ శోభన్, వాంకుడోత్ కృష్ణ, ఆంగోత్ నందియా తదితరులు నాయకులు కర్మకు హాజరు కావడం జరిగింది.

## పదోన్నతి పొందుతున్న ఎచ్ ఎం కు సన్మానం.



నారాయణపేట ఫిబ్రవరి 5(లోకల్ గైడ్ ప్రతినిధి):నారాయణపేట జిల్లామాగనూరు మండల విద్యాధి కారిగా బాధ్యతలు చేపడు తున్న గుడెబల్లూరు ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానో పాధ్యాయులు గణేష్ సింగ్ కు గురువారం గుడెబల్లూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యా య బృందం ఘనంగా సన్మానం చేశారు. మాగనూ రు ఎంఈఓ గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా సీనియర్ ఉపాధ్యా యులు తిరుమల రావు మాట్లాడుతూ గణేష్ సింగ్ అడ్మినిస్ట్రేషన్, సీనియార్టీ తో పాటు అంకితభావం వల్ల ఎంఈఓ గా రావడం చాలా సంతోషం అన్నారు. ఎంఈఓ గా మాగనూరు మండలం విద్యాభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృం దం అర్జున్, తిరుమలరావు, చంద్రశేఖర్, రాజన్న, పి.శ్రీని వాసులు, రవి, నర్మద,భాగ్య, తిమ్మప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

## మూలసాల విద్యార్థులకు ఉచిత క్రీడా దుస్తులు పంపిణీ



పెద్దపల్లి , ఫ్రిబవరి 05:(లోకల్ గైడ్)పెద్దపల్లి మండలం మూలసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన డీఈవో జి శారద మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నత విద్యావంతులు, సుశిక్షితులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వం అన్ని రకాలైన మౌలిక సదుపాయాలను కల్పించి, అందిస్తున్న ఉచిత విద్యను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనానికి నిత్యావసర సరుకులు, వంద శాతం హాజరున్న పిల్లలకు బహుమతులను కమల ఫౌండేషన్ అధ్యక్షుడు, పాఠశాల ఆంగ్లోపాధ్యాయుడు సాదుల వెంకటేశ్వర్లు సమకూర్చగా డీఈవో శారద, ఏఎంవో డాక్టర్ పి.ఎం.షేక్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ విద్యా సంవత్సరం ఆరంభం నుండి ప్రతినెల నూరు శాతం హాజరు కలిగిన విద్యార్థులకు కానుకలు, నెలనెలా మధ్యాహ్న భోజనానికి నిత్యావసర వస్తువులు, స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందించి ప్రభుత్వ పాఠశాల ప్రగతికి తోడ్పడుతున్న కమల ఫౌండేషన్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లును డీఈవో అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దెబ్బట రాములు, కూకట్ల తిరుపతి, లోకిని సదానందం, అంకతి సంజీవ్, మానుపాటి రాజయ్య, బాదం జ్యోతి, గర్రెపల్లి రమ, జూపాక రజిత, కాంపెల్లి కొమురయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 47వ డివిజన్ లో బొల్లం భీమయ్య,50వ డివిజన్ లో గట్టు స్రవంతి-స్వామి,33వ డివిజన్ లో ఎంబడి కుమార్ స్వామి,4వ డివిజన్ లో అగండి రాజేష్,5వ డివిజన్ లో బత్తుల స్వప్న,7వ డివిజన్ లో వేల్పుల రవీందర్ ల



ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,కాంగ్రెస్ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఇంటింటికి గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి కోరారు.ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

### పట్టణంలో ఎమెర్జెన్సీ పాలన నడుస్తోంది:మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మమతరెడ్డి



పెద్దపల్లి , ఫ్రిబవరి 05:(లోకల్ గైడ్)బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, చేసిన అభివృద్ధి పనులను చెప్పి, ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించాలి. కానీ భయపెట్టి ఓట్లను పోందాలనుకోవడం మంచి పద్ధతికాదని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. అటువంటి దృష్ట సంప్రదాయాన్ని ప్రోత్సహించవద్దని, అటువంటి వారికి ఓటుతో బుద్ధిచెప్పాలని మాజీ ఎమ్మెల్యే పట్టణవాసులకు కోరారు. గురువారం 11వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పూదరి లతచంద్రశేఖర్ గెలుపు కోసం వార్డుల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతరెడ్డితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బలవంతంగా బుదవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నేతలు దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బెదిరించి బలవంతంగా పార్టీ కండువాలు వేయటం తగదని, ఇప్పుడే ఓట్ల కోసం బెదిరించే వ్యక్తులు, రేపు గెలిస్తే పరిస్థితి ఎట్లా ఉంటుందో ప్రజలు ఆలోచించాలన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ అభివృద్ధి పనులు చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ఏమర్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతి వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే విజప్తి చేశారు. పెద్దపల్లి ఎమెర్జెన్సీ పాలన నడుస్తోంది: దాసరి మమతరెడ్డిప్రజల హక్కులను కాలరాస్తూ, ఇండ్లల్లోకి పోయి బలవంతంగా కండువాలు కప్పుతున్నారని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతరెడ్డి మండిపడ్డారు. ఆమె మాట్లాడుతూ.. 11వ వార్డు అభ్యర్థి పూదరి చంద్రశేఖ లతలను తీవ్ర బెదిరింపులకు గురి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ ఆరచాకాలను చూస్తే పెద్దపల్లిలో రాజ్యాంగం అమలుల్లోలేదనిపిస్తుందన్నారు. పెద్దపల్లి పట్టణాన్ని రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, మీము చేసిన పనులకు కాంగ్రెస్ నేతలు శిలాఫలకాలు వేస్తున్నారని మండిపడ్డారు. మీము హుందగా రాజకీయాలు చేశాం.. ఎన్నడూ దిగజారి రాజకీయాలు చేయలేదు. నీచ రాజకీయాలు చేయలేదన్నారు. కల్లబొల్లి మాటలతో, గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ నేతల పై ధ్వజమెత్తారు. నేర చరిత్ర లేని, చదువుకున్న పూదరి లతచంద్రశేఖర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతరెడ్డి పట్టణవాసులను కోరారు.

## కుక్క కాటు బాధితుడికి మెరుగైన వైద్యం.

### - బంట్వారం డాక్టర్, మజీద్ ఖాన్.



లోకల్ గైడ్/బంట్వారం:గురువారం కుక్కకాటు బారినపడిన వ్యక్తికి బంట్వారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తక్షణమే మెరుగైన వైద్యం అందించారు. తుర్మామిడి గ్రామానికి చెందిన సయ్యద్ సజాద్‌ను కుక్క కాటేయడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ మజీద్ ఖాన్ సానుకూలంగా స్పందించి బాధితుడికి అవసరమైన ప్రాథమిక చికిత్స అందించారు. అలాగే రేబీస్ నివారణకు అవసరమైన ఇంజెక్షన్‌ను వెంటనే ఇచ్చి, తదుపరి ఐదు మోతాదులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పూర్తి స్థాయిలో చికిత్స పొందితే త్వరగా కోలుకుంటారని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా యువ నాయకుడు ఎం.కె.పి ఖదీర్ పాషా (మాజీ వార్డ్ సభ్యులు) మాట్లాడుతూ, డాక్టర్ మజీద్ ఖాన్ సమయానికి అందుబాటులో ఉంటూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చేస్తున్న సేవలు, అభినందనీయమని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆదరించండి. 18వ వార్డు రూపురేఖలు మారుస్తా. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గౌరి రాములు.



లోకల్ గైడ్/ తాండూర్: ఈ నెల 11న జరగబోయే ఓటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఆదరించాలనీ కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గౌరి రాములు తెలిపారు. గురువారం ఎన్నికల్లో భాగంగా వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, ఇన్చార్జతో కలిసి పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ... వార్డు కౌన్సిలర్ గా ఒక్క అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు స్థానిక ప్రజలందరు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## చేతి గుర్తుకు ఓటువేసి ఆదరించండి.

### - అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధి చేస్తా.

### - 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి స్వరూప,మల్లేశం.

### - వార్డు ప్రజలతో ఇంటింటా ప్రచారం.



లోకల్ గైడ్/తాండూర్: 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే 27వ వార్డును సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి స్వరూప, మల్లేశం పేర్కొన్నారు.గురువారం వార్డులోనీ పలు కాలనీల్లో తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలను పంచి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి అభివృద్ధితో పాటు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అమలయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకవచ్చి రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణంతో పాటు తాగునీరూ, ఇల్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ శోభ రాణి, ధౌలప్ప, యువ నాయకుడు మేహారాజ్, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జన్యాలను మానుకోవాలి.

### - అధికార దుర్వినియోగానికి పాల్పడ్డది మీరు. -

### పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యాలకు పాల్పడ్డారు.

### - మనోహర్ రెడ్డి నాయకత్వంలో తాండూరు అభివృద్ధి. - ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకోవాలి. - మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్.



లోకల్ గైడ్/తాండూర్:ఇప్పటికైనా దౌర్జన్యాలు, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీకృష్ణ గౌడ్ సూచించారు. గురువారం తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... రాజకీయంగా ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజం.కానీ వ్యక్తిగత రాజకీయాలకు పోవద్దని అన్నారు. గతంలో భూ కబ్జాలు, మట్టి దోపిడీ, పోలీస్ బలగాన్ని అడ్డం పెట్టుకొని దౌర్జన్యాల పాల్పడ్డ నీచపు చరిత్ర మీది. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గెలిచిన రెండు సంవత్సరాలలోనే తాండూరును అన్ని రంగాలలో దశలవారీగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఆధారాలు లేని నిరాధారమైన ఆరోపణలు మానుకోవాలని పరోక్షంగా హెచ్చరించారు.కాగా పట్టణంలోని మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంజద్ ఖాన్ ను అడ్డం పెట్టుకొని ఆరోపణలు చేశారు. అది ముమ్మాటికి తప్పు అని ఖండించారు. గత ఐదు సంవత్సరాలలో తాండూర్ మున్సిపాలిటీని భ్రష్టు పట్టించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మున్సిపల్ అభివృద్ధికి వెయ్యి కోట్ల నిధులు తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాన్ లోకల్ అంటూ పలువురు విమర్శలు చేస్తున్నారు. ఎమ్మెల్యే 1996 నుంచి తాండూరులో నివాసం ఉంటున్నారు. వాళ్ళ ఇద్దరు కుమారుల విద్యాభ్యాసం తాండూర్ లోనే కొనసాగించారు. వాస్తవాలు ఏమిటో తెలుసుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం సరైన విధానం కాదని చురుకంటించారు. ఇకనైనా మంచి రాజకీయ సాంప్రదాయానికి పునాదులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తాం.

### - హస్తం గుర్తుకు ఓటు వేసి ఆదరించండి.

### - మనో రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తాం.

### - 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నారా శ్రీలత.



లోకల్ గైడ్/తాండూర్:ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే మా ముందున్న ఏకైక లక్ష్యమని 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నారా శ్రీలత, శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం 16వ వార్డులో వార్డు ప్రజలతో కలిసి ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జ్ రియాజ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. స్థానికంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మనకు ఎల్లప్పుడూ అండగా ఉంటాడు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వార్డును సంపూర్ణంగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. వార్డు ప్రజలు మీ అమూల్యమైన ఓటు ద్వారా నారా శ్రీలతను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా ఇసుక తేనెల్లో తాత్కాలిక పందిరిలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ..

### కాంట్రాక్టర్లు లోవిశెట్టి వీరబాబు, నునకాని ధర్మేంద్ర ..



పోలవరం ఫిబ్రవరి 5ఫిబ్రవరి 15 వ తేదీన పోలవరం మండలం పట్టిసీమ గోదావరి మధ్యలో కొలువైయున్న శ్రీ భద్రకాళి శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయం వద్ద జరుగు మహాశివరాత్రి ఉత్సవాలకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న చలువ పందిరిలు, తాత్కాలికి మరుగుదొడ్లు, బట్టలు మార్చుకునే గదుల పనులను శరవేయంగా జరుగుతున్నాయి. ఉత్సావ కమిటీ వైస్ చైర్మన్, పోలవరం తహసిల్దార్ సాయి రాజు, ఎస్సై పవన్ కుమార్, సెక్రటరీ యు రాజారావు సూచనలతో పనులు వేగంగా జరుగుతున్నాయని కాంట్రాక్టర్లు లోవిశెట్టి వీరబాబు, నునకాని ధర్మేంద్ర లు తెలిపారు. ఇప్పటికే 13 చలువ పందిరిలు, 30 తాత్కాలికి మరుగుదొడ్లు, 30 బట్టలు మార్చుకునే గదులు పూర్తి చేయడం జరిగిందని మిగతావి మరో వారంలో పూర్తిచేసి శివరాత్రికి ముందే భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందనికాంట్రాక్టర్ లోవిశెట్టి వీరబాబు తెలిపారు. మూడు రోజులపాటు జరుగు మహాశివరాత్రి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశంఉన్నందున అధికారుల ఆదేశాలతో పటిష్టంగా, వేగంగా పనులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు..

## చిన్నారి అనుమానస్పద మృతి విచారణ చేపట్టిన టీకాల అధికారులు...





ఎల్లనూరు - ఫిబ్రవరి 5 : ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎల్లనూరు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారులు డాక్టర్ పని భూషణ్ మరియు డాక్టర్, శ్రీనివాసులు రెడ్డి డి.పి.యం.ఒ, వ్యాక్సిన్ మేనేజర్ రాజు"అనుమానస్పద మృతి పట్ల" పలు పత్రికలలో వచ్చిన ఈ కథనంతో విచారణ చేపట్టడం జరిగింది 85 నిట్టూరు ఫిబ్రవరి 4 వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరిగిన క్రమంలో పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాల ఏఎన్ ఎం, రాణి 11 గంటల ప్రాంతంలో టీకాల వేయడం జరిగింది 'బేబీ డాటర్ ఆఫ్ అనిత వైఫ్ ఆఫ్ ఓబులేసు' అదే రోజు 85 నిట్టూరు గ్రామంలో 4 నెలల 15 రోజుల ఒక బేబీ చనిపోవడంతో విచారణ చేపట్టేందుకు జిల్లా వ్యాధి నిరోధక అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐ ఎల్ ఆర్ డీ ఫ్రీజ్ మరియు వ్యాక్సిన్ పరిశీలించిన తర్వాత ఆశ కార్యకర్త ఖ.సునీత, ఎం పి హెచ్ ఎ్రా. రాణి ఎమ్ ఎల్ హెచ్ పి ఐ. లక్ష్మీరాజ్యం మండల వైద్యాధికారి డాక్టర్ ,లోకేష్ కుమార్ ను విచారించి ఎంక్వయిరీ రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది.

## 42 ఏళ్ల నాటి హత్య కేసులో తీర్పు..

నిర్దోషిగా తేలిన వందేళ్ల వృద్ధుడు 1942 ఆగస్టు 9న జరిగిన హత్య కేసు లో దోషిగా తేలిన 100 ఏళ్ల వృద్ధుడికి దాదాపు 42 ఏళ్ల తర్వాత ఊరట లభించింది. దశాబ్దాల నిరీక్షణ తర్వాత న్యాయం దక్కింది. హత్య కేసులో అతడిని నిర్దోషిగా తేలుస్తూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. 42 ఏళ్ల నాటి హత్య కేసులో తీర్పు.. నిర్దోషిగా తేలిన వందేళ్ల వృద్ధుడూాశ్రీశ్రీఖష్ఘుఝుఃఽ ఎఅస్త్రష్ట జశీబఙీ : 1942 ఆగస్టు 9న జరిగిన హత్య కేసు (వీబతీఎవతీ ఝుంవ) లో దోషిగా తేలిన 100 ఏళ్ల వృద్ధుడికి దాదాపు 42 ఏళ్ల తర్వాత ఊరట లభించింది. దశాబ్దాల నిరీక్షణ తర్వాత న్యాయం దక్కింది. హత్య కేసులో అతడిని నిర్దోషిగా తేలుస్తూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్‌లో 1982 ఆగస్టు 9న గుణ్ని అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఓ భూవివాదం విషయంలో గొడవ జరగడంతో మైకూ అనే వ్యక్తి గుణ్నిను కాల్చిచంపాడు. ధనీరామ్, సతిదన్ అనే ఇద్దరు వ్యక్తులు తమకు కూడా శత్రువు అయిన గుణ్నిను చంపేందుకు మైకూను రెచ్చగొట్టారని దర్యాప్తులో తేలింది. దాంతో మైకూను హత్యకు పురికొల్పారనే నేరం కింద పోలీసులు ధనీరామ్, సతిదిన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మైకూను విడిచిపెట్టారు.ఈ కేసు విచారణ అనంతరం స్థానిక కోర్టు నిందితులు ఇద్దరికీ జీవితఖైదు విధించింది. దాంతో ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ వారు 1984లో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి ఆ పిటిషన్ పెండింగ్‌లోనే ఉండిపోయింది. అయితే విచారణ పెండింగ్‌లో పడటంతో ధనీరామ్, సతిదిన్ బెయిల్‌పై బయటికి వచ్చారు. కేసు పెండింగ్‌లో ఉండగానే కొన్నేళ్ల క్రితం సతిదిన్ మరణించాడు.అయితే సతిదిన్, ధనీరామ్ వేసిన పిటిషన్‌పై తాజాగా హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మైకూను అరెస్టు చేయకపోవడాన్ని కోర్టు ప్రస్తావించింది. ధనీరామ్ అప్పీల్‌పై నిర్ణయంలో అసాధారణ జాప్యం, ప్రాసిక్యూషన్‌లో లోపాలను ఎత్తిచూపింది. కేసులో దర్యాప్తులో లోపాలు, ధనీరామ్ వయస్సు 100 దాటడం లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని కోర్టు అతడిని నిర్దోషిగా తేల్చింది.

## మన జాతికి మేలు చేసిన కాంగ్రెస్ కె ఓటు వెయ్యండి: ముత్తయ్య



లోకల్ గైడ్ హైదరాబాద్ , తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బేడ బుడగ జంగాలు జాతికి చెందిన ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు ాజ సెల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య. కాంగ్రెస్ పార్టీ బేడ బుడగ జంగాలకు ఎన్నో విధాలుగా ఆదుకుందని, కొన్ని చట్టాలు తీసుకువచ్చింది అని దాని ఫలితంగా చాలా మందికి న్యాయం జరిగిందని. ఏ ఇతర పార్టీలో బుడగజంగాలు జాతిని పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ తోనే మన జాతికి మంచి జరుగుతుంది అని అన్నారు కడమంచి ముత్తయ్య. ఈ రోజు ప్రచారం లో భాగంగా పెద్దమంగ్లారం గ్రామంకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి రామకృష్ణ గౌడ్ కౌన్సిలర్ గా పోటీచేస్తున్న బేడా బుడగ జంగాల దగ్గరికి వెళ్లి వారికి కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు ఇవ్వాలని చెప్పడం జరిగింది. బుడగ జంగాలు వున్నా గ్రామం పేద్దా మనిషి. తూర్పటి సిద్దప్ప మరియు కులస్తులు. ఈ కార్యక్రమం నికి వెళ్లిన. జశీఅస్త్రవం ఎవశ్రీశ్రీ వైస్ చేర్మెన్. శ్రీ కడమంచి. ముత్తయ్య, శ్రీ. భారతకవి, సాయన్న మరియు.కడమంచి వెంకటేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నరూ. అదే విధంగా రాష్ట్ర అంత తిరిగి కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించుకుంటామని అన్నారు ముత్తయ్య. ఆనాటి నుండి తన జాతికి కాంగ్రెస్ చేసిన మంచి నీ ఏ ఇతర పార్టీలో మన జాతిని పట్టించుకోని సమయంలో కాంగ్రెస్ పార్టీ మన జాతికి అండదండగా నిలిచిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 2008 లో తీసుకు వొచ్చిన +ూ నెంబర్ 84 ద్వారా మన జాతిలో ఎవరినైనా కుల ధ్రువీకరణ పత్రం కోసం ఆర్డీవో దగ్గర కాకుండ ఎమ్మార్వో తోనే అయ్యేవిధంగా చట్టం తీసుకొచ్చారు దీని ద్వారా జాబులు కోసం, చదువు కోసమైనా కుల ధ్రువీకరణ పత్రం ఎమ్మార్వో దగ్గరని డైరెక్ట్ గా తీసుకుని వేసులుబాటును కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణలో ాజ లో తొమ్మిదో నెంబర్ నుంచి ూా గ్రూపులో చేర్చడం వల్ల మనకి ఇంకా మరింత ప్రయోజనం చేకూరింది అని అన్నారు. అన్ని ఇతర పార్టీలను చేసిన అన్యాయాన్ని ఎండగాడుతూ రాష్ట్రమంతా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటాను అని అన్నారు

# బ్రాండ్ ముసుగులో " స్కంధాన్షి " ప్రజలకు పెను భారం.!?

**స్కందాన్షి నయా మోసంతో లబోదిబోమంటున్న బాధితులు. గత, ప్రస్తుత నాయకులకు కహానీలు చెప్పడంతో అనుమతులు నిరాకరణ. రిజిస్ట్రేషన్లు చేయించడం లేదని ధర్నాలు చేయడానికి సిద్ధమవుతున్న బాధితులు.**




)స్కంధాన్షి అంటే నాణ్యత, బ్రాండ్ అని చెప్పుకునే స్కందాన్సీ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రజలకు భారంగా మారి మోసం చేసిందని బాధితులు బావురుమని చెప్పుకుంటున్నారు. వివరాలు ఇలా.. కూడేరు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి వెనుక, సుమారు 14.80 ఎకరాలలో సంవత్సరం క్రితం స్కందాన్షి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ వారు 206 ప్లాట్ లతో నూతన వెంచర్ ను వేశారు. అయితే అహుడా అనుమతులు లేకుండానే 10 రోజులు, 20 రోజులు ఒక నెల లోపు అన్ని అనుమతులు వస్తాయి, రిజిస్ట్రేషన్లు చేయిస్తామని సుమారు 120 నుండి 150 ప్లాట్ లు అగ్రిమెంట్ల మీద విక్రయాలు చేసి సంవత్సరం నుండి కోట్ల రూపాయలు వసూళ్లు చేసి ప్లాట్ లు కొన్న వారిని ఆర్థిక దిగ్గజానికి గురిచేస్తూ వడ్డీల భారాన్ని, లోన్ ల ఇబ్బందులకు కారణమయ్యారు. ఈ క్రమంలోనే సదరు కంపెనీ వారు చెప్పిన మాటల పై స్కందాన్సీ కార్యాలయంలో కొన్ని గొడవలు సైతం అయ్యాయని బాధితులు తెలిపారు. కోట్లు వసూళ్ల చేసి కొనుగోలుదారుల సమయాన్ని వృధా చేసి, ఇక్కడ వచ్చిన ధనాన్ని వేరొక చోట పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయడం నిరక్షరాసులకు సైతం సులువైన మార్గమని బాధితులు ఎద్దేవ చేశారు. రిజిస్ట్రేషన్లు చేయడంలో కంపెనీ వారు మాట తప్పి, పూర్తి రేటులో లక్ష, రెండు లక్షలు, మిగిలిన నగదుకు చెప్పిన సమయానికి చెల్లించనందున అధిక ఒత్తిడికి గురి చేశారని బాధితులు పేర్కొన్నారు. తీరా అనుమతుల విషయానికొస్తే గత ప్రభుత్వ నాయకుల పై, ఈ ప్రభుత్వ నాయకులకు కహానీలు చెప్పడంతో అనుమతులకు గ్రీన్ సిగ్నల్ రాలేదని తీవ్ర చర్చ నడుస్తోంది. ఏదేమైనా మా వద్ద నుండి డబ్బులు వసూలు చేసి సకాలంలో రిజిస్ట్రేషన్లు చేయనందున మేము ఆర్థిక దిగజానికి గురవుతున్నామని బాధితులు ధర్నాలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం నెలకొంది. వీటికి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ( అహుడ ) అధికారులు ఏ రకమైన చర్యలు తీసుకుంటారో, వారితో వీరుకున్న సంబంధాన్ని పత్రిక నిగ్గు తేలుస్తుంది. వీటి పై కంపెనీకి స్థానికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారిని వివరణ కోరగా జరిగిన విషయం వాస్తవమే అతి త్వరలో కంపెనీ కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్లు చేస్తుందని తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలతో మరొకతనంతో పత్రిక పాఠకులకు వివరిస్తుంది.






# మత్స్య కారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.. ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

### పోలవరం గోదావరి నదిలో 30 లక్షల చేప పిల్లలు విడుదల ..

### నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్,గార్బేజ్ ట్రై సైకిల్ ప్రారంభోత్సవం..



పోలవరం ఫిబ్రవరి )మత్స్య కారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అనిఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు.పోలవరం మండలం పాత పోలవరం , గూటాల గోదావరినది రేవులలో మత్స్య శాఖ అధికారులు చేపపిల్లలను నదిలోకి వదిలే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఎ పిఓ రాములు నాయక్ పాల్గొని గోదావరి నదికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముప్పై లక్షల చేపపిల్లలను గోదావరి నదిలోకి విడుదల చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో (సీబీఏపీ) నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని గార్బేజ్ ట్రై సైకిల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ చేపపిల్లల



విడుదలతో భవిష్యత్తులో గోదావరి నదిలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగి,మత్స్య కారుల ఆదాయం మెరుగు పడుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమానికి, మత్స్య రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాలు మత్స్య కారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచుటయే కాకుండా పర్యావరణ సమతుల్యతకు తోడ్పడతాయని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్నసంక్షేమ కార్యక్రమాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాములు నాయక్,మత్స్య శాఖ డిఎఫ్ఒ రాజకుమార్, పోలవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మంగిన కొండ,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గుణపర్తి చిన్ని,మత్స్య శాఖ ఇనస్పెక్టర్ మంగరావు, ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, రెవెన్యూ డిటి కంభంపాటి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ఐటిడిపి మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాస్, సొసైటీ ప్రెసిడెంట్ కొణతాల ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ మామిడిపల్లి స్వాతి, పట్టిసీమ సర్పంచ్ సబ్బరపు శ్రీరామ మూర్తి కూటమి నాయకులు కుంచె దొరబాబు, చీకట్ల సాయి కృష్ణమూర్తి, ఆటపాక వెంకటేశ్వరరావు, హరిబాబు, నల్లా రాంబాబు, మామిడిపల్లి వరప్రసాద్, పోతుల శ్రీను, సిద్ధన రామకృష్ణ, ఆకుల రాజా, ఫిషరీస్ అసిస్టెంట్ లు రాజు ,సుబ్రమణ్యం , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలోని15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చింతల వసంత కు మద్దతుగా స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు చేపట్టిన ఎన్నికల ప్రచారం గురువారం హోరెత్తుతోంది .15వవార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా తన ప్రచార పర్వంలో ప్రత్యర్థుల కంటే వేగంగా దూసుకుపోతున్నారు.వార్డులోని ప్రతి గల్లీ,ప్రతి ఇంటి గడపను తడుతు ఆమె విస్తృత ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా బస్తీ ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతు ఘనస్వాగతం పలికారు.బస్తీ మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నీరాజనాలు పడుతు ఆమెను ఆశీర్వదించారు.ప్రచారంలో భాగంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలువుతున్న 6గ్యారెంటీలు,మంచినీటి సరఫరా వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.తాను కౌన్సిలర్ గా ఎన్నికైన అనంతరం వార్డును అన్నివిధాల ఆదర్శంగా తీర్చిదిద్దుతానని,ముఖ్యంగా స్థానికంగా వార్డులో సంవత్సరాల తరబడి వేధిస్తున్న సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ప్రజలకు వివరించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో వార్డుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి,సీసీ రోడ్లు,ఆధునిక డ్రైనేజీలు,విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలత, ఎమ్మెల్యే నిరంతరం ప్రజల ఆకాంక్షల మేరకు చేపడుతున్న అభివృద్ధి పనులే తనను భారీ మెజారిటీతో గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,టేకులబస్తీ ఇంచార్జ్ కన్నూరి వెంకటేష్,సీనియర్ నాయకులు దెబ్బటి రమేష్,కాశిపాక రాజరత్నం,ఎండి గౌస్,కన్నూరి రాజలింగు,చింతల బాలరాజు,చింతల లోకేశ్వర్,రాం లక్ష్మీనారాయణ,బొల్లి వంశీ,కొమిరెడ్డి అనిల్ లతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారే ను కలిసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బృందం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రతినిధి బృందం అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణను కలసి వినతిపత్రం సమర్పించారు. కావడిగుండ్ల పంచాయతీ పరిధిలోని కంట్లం గ్రామంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని, అక్కడ వాటర్ ట్యాంక్ నిర్మించాలని కోరారు. అలాగే చెన్నాపురం నుండి గాండ్లగూడెం వరకు రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కావడిగుండ్ల, కొత్త కావడిగుండ్ల, గోగులపూడి గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.కోయరంగాపురం గ్రామపంచాయతీలో గుంటిమడుగు నుండి ఖమ్మంపాడు వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని, పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు వేయాలని విన్నవించారు. మద్దులమడ పంచాయతీ పరిధిలోని ఉడుములబండ, పెద్దమీది రాళ్లవాగు మధ్య నివసిస్తున్న గిరిజనుల పోడు భూముల సమస్యను వివరించారు. 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు ఫారెస్ట్ అధికారుల నుండి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. తాగునీరు, రోడ్ల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మద్దులమడ గిరిజనుల పోడు భూముల సమస్యపై సంబంధిత ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి, గిరిజనులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, నాయకులు కంగాల కల్లన్న, వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున్, కంగాల వెంకటేష్, కావడిగుండ్ల సర్పంచ్ బాడిస లక్ష్మణ్ రావు, కోయరంగాపురం సర్పంచ్ సోడెం చిన్న గంగమ్మ, మరియు గ్రామ నాయకులు కంగాల శంకర్, సోడెం ముత్యాలు, మొడియం రమేష్, కణితి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ గడ్డపై బీజేపీ జెండా ఎగరాలి- డీకే. స్నిగ్ధ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేద్దామని బీజేపీ నాయకురాలు డీకే. స్నిగ్ధ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని 26వ వార్డు నుండి పోటీ చేసిన కృష్ణవేణి రామాంజనేయులుకు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ పాలన సమగ్రంగా కొనసాగుతుందన్నారు. దేశాభివృద్ధి కోసం మోడీ ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. గద్వాల మున్సిపాలిటీలోనూ బిజెపి అధికారంలోకి వస్తే అభివృద్ధి మరింత జరుగుతుందన్నారు. మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ గద్వాల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తీసుకొస్తారని చెప్పారు. గద్వాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో గద్వాల నుండి 20వేల ఓట్ల మెజార్టీ లభించింది అన్నారు. బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆదరించండి.

- 7వ వార్డు రూపురేఖలు మారుస్తా.

- కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొప్పుల రామా కృష్ణా రెడ్డి



లోకల్ గైడ్/ వికారాబాద్: ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఓటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను ఆదరించాలనీ కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొప్పులరామకృష్ణ రెడ్డి తెలిపారు. గురువారం ఎన్నికల్లో భాగంగా వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, కలిసి పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... వార్డు కౌన్సిలర్ గా ఒక్క అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు స్థానిక ప్రజలందరు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డు అభివృద్ధికి అండగా ఉంటాం



గద్వాల, లోకల్ గైడ్ :మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ పీకే స్నిగ్ధ రెడ్డి సహాయ సహకారాలతో 25వ వార్డులో గల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని 25వ వార్డు బిజెపి అభ్యర్థి శంకర్ తెలిపారు. గురువారం ఇంటింటి ప్రచారం చేశారు. తనను ఎన్నుకొని అభివృద్ధికి కృషి చేయాలని 25వ వార్డు అభ్యర్థి శంకర్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేస్తూ బీజేపీ గుర్తుకు ఓటు వేస్తే వార్డు సమస్యలను తీర్చేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారు ఓటర్లకు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొని ప్రచారం చేశారు.

## 48గంటల నిబంధనలు తప్పకుండా పాటించాలి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈనెల11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు,రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధన ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.పోలింగ్ ముగిసే 48గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలని, సభలు,సమావేశాలు,ర్యాలీలు,మీడియా,ప్రసార సాధనాల ద్వారా ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలను కొనసాగించకూడదని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన వారికి తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019చట్టంలోని సెక్షన్ 209 ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు.రాజకీయ పార్టీలు,పోటీలో ఉన్న అభ్యర్థులు,మీడియా యాజమాన్యాలు 48గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించాలని,స్వేచ్ఛాయుత,పారదర్శకమైన ఎన్నికలు జరిగేందుకు అందరు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.

## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తాం.

- హస్తం గుర్తుకు ఓటు వేసి ఆదరించండి.

- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో అభివృద్ధి చేస్తాం.

- 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మి



లోకల్ గైడ్/వికారాబాద్ వికారాబాద్ మున్సిపల్ అభ్యర్థిగా 20 వార్డు జైదుపల్లిమురళి తల్లీ లక్ష్మి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే మా ముందున్న ఏకైక లక్ష్యమని 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జైదుపల్లి లక్ష్మి తనయుడు మురళి పేర్కొన్నారు. గురువారం20వ వార్డులో వార్డు ప్రజలతో కలిసి ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వార్డు మాజీ కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. స్థానికంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్మనకు ఎల్లప్పుడూ అండగా ఉంటాడు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వార్డును సంపూర్ణంగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. వార్డు ప్రజలు మీ అమూల్యమైన ఓటు ద్వారా జైదుపల్లి లక్ష్మి ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా ఎనిమిదో వార్డ్ అభ్యర్థి బిజెపి మేడిపల్లి సువాని



వికారాబాద్ లోకల్ గైడ్ తెలంగాణ:-వికారాబాద్ మున్సిపల్ ఎనిమిదో వార్డ్ అభ్యర్థి బిజెపి మేడిపల్లి సువాని ఆదరించి గెలిపిస్తే అందుబాటులో ఉంటానని మద్గుల్ చిట్టంపల్లి మున్సిపల్ 8వార్డు బిజెపి అభ్యర్థి సువాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గురువారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వార్డులోనే ఉంటానని ప్రజల సాధక బాధలు తెలుసుకొని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో నరేంద్ర మోడీ చేసిన పథకాలను గుర్తు చేస్తూ ప్రజలకు వివరిస్తూ... మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు మితిమీరిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోముల యాదవ రెడ్డి 8వ వార్డు సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా - 36 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మి



గద్వాల, లోకల్ గైడ్ :మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీని 36వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన లక్ష్మి మురళి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మద్దతుతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుకుందామన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని మున్సిపాలిటీలో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపు తున్నారని, మన వాటిలోనూ ప్రజలు నన్ను ఆదరించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



గద్వాల, లోకల్ గైడ్ : సబ్జెక్టు తప్పానని ఓ విద్యార్థిని ఆత్మహ త్యాయత్నానికి పాల్పడిన సంఘటన ధరూర్ మహాత్మా జ్యోతిబాపూలే వసతి గృహంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామానికి చెందిన సరిత అనే విద్యార్థిని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో బీకాం సెకండ్ ఇయర్ చదువుతుంది. గురువారం విడుదలైన సెమిస్టర్ లో ఇంగ్లీషు సబ్జెక్టు రాకపోవడంతో మనస్థాపానికి గురై సర్ఫ్ ఎక్సెల్ లిక్విడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయాన్ని గమనించిన సిబ్బంది చికిత్స నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ అడగగా ఈ విషయంలో మా తప్పేమీ లేదన్నారు.

## షాద్ నగర్ పట్టణాభివృద్ధికి కాంగ్రెస్ కు ఓటు వేయండి

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ మున్సిపల్ వార్డులో కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు అభ్యర్థి బచ్చల నరేష్, 18వ వార్డు అభ్యర్థి జమాల్పూర్ సంతోషి భాయి గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు. ఈ ఇంటింటి ప్రచారంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత, మాజీ సర్పంచ్ శివయ్య, మరియు కాలనీవాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాలనీ మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమం కోసం హుస్నాబాద్ లో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ఫిబ్రవరి 5, లోకల్ గైడ్: అభివృద్ధి, సంక్షేమం కోసంకాంగ్రెస్ ను గెలిపించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. గురువారం హుస్నాబాద్ 7 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిత్తారి పద్మ రవీందర్ లకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పక్షాన గడపగడపకు వెళ్ళి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం 7 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిత్తారి పద్మను గెలిపించాలని మంత్రి కోరారు. చేతి గుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ లో ఉన్న 20 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గత 10 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ అప్పట్లో గౌరవెల్లి ప్రాజెక్ట్ కోసం ఉద్యమాలు చేశాం.. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.మేము మొదటి సంవత్సరంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కానీ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నారని చెప్పారు.దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేకుండే, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నా మన్నారు. కరీంనగర్ నుండి హుస్నాబాద్ కి 4 లేన్ రోడ్డు నిర్మిస్తున్నాం.. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు చేస్తు న్నామని తెలిపారు.మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగు పరచ డానికి సెట్విన్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం.. కుట్టు మిషన్ లు ఇస్తున్నామని,మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తు న్నామని మంత్రి వివరించారు.

**బీఆర్ఎస్ కు ఓటు అడిగే హక్కు లేదు**

**.. 10 ఏళ్లలో ఏ హామీలు నేరవేర్చారని మీకు ఓటు వేయాలని మంత్రి ప్రశ్నించారు.**

హుస్నాబాద్ లో 20 వార్డుల్లో కాంగ్రెస్ ను గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తాం.. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది..పీజీ మెడికల్ కాలేజీ వస్తుంది..ఎల్లమ్మ చెరువు,కొత్త చెరువు,పల్లె చెరువు అభివృద్ధి చేస్తున్నాం..ఇక్కడ పద్మక్క ను మూడోసారి గెలిపించండి అని కోరారు. మీ వార్డులో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం చేసి చూపిస్తామన్నారు.ఎన్నికలు అయ్యే వరకు ప్రతి ఓటు మీద దృష్టి పెట్టి పని చేయాలి.. మనం చేసిన పనులు ఇంటింటా చెప్పండి అని నాయకులు, కార్యకర్త లకు సూచించారు. కాంగ్రెస్ అన్ని స్థానాలలో గెలిచిన ప్పుడే హుస్నాబాద్ కీర్తి మరింత పెరుగుతుందని మంత్రి ప్రభాకర్ స్పష్టం చేశారు.

# కుకుడ గ్రామ కంఠం భూమి ఎక్కడా...

## -బెజ్జూరు మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేసిన కుకుడా సర్పంచ్ తొర్రెం చిరంజీవి మరియు గ్రామస్తులు.



బెజ్జూర్; ఫిబ్రవరి 05, న్యూస్/ కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలో గల బెజ్జూర్ మండల పరిధిలో ఉన్న కుకుడ గ్రామ కంఠం భూమి లేక, ఏవైనా గ్రామానికి వచ్చిన అభివృద్ధి పనులు చేయడానికి గ్రామ కంఠం భూమి లేకపోవడంతో, నానా ఇబ్బందులు పడుతున్నారు. అందుకనగా భూ దాతలు ఎవరైనా ఉంటే భూదానం చేస్తే ఆయా చోట్లలో గ్రామానికి చెందిన ప్రభుత్వ పథకాలతో వచ్చిన భవనాలను నిర్మించుకోవడానికి కనీసం ఇంచు కూడా జాగలేకపోవడంతో, నేడు కుకుడా గ్రామ సర్పంచ్ తొర్రెం చిరంజీవి మరియు ఉప సర్పంచ్ అనిత మెరుగు రమేష్, వార్డు సభ్యులు ఆబిద్ ఖాన్, భోగారం శ్రీనివాస్, బుర్రి శంకర్ మరియు జుండే కేశవ్, నల్ల శ్రీకాంత్, అక్షంత రావ్, బెడికల రామలింగు, కళ్లెం సాయిరాం, గ్రామ పెద్దలు వారితో పాటు తదితరులు మూకుమ్మడిగా బెజ్జూర్ మండల ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయంపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి, త్వరలోనే మీ గ్రామకంఠ భూమిని ఎక్కడుందో వెలికి తీసి మీకు త్వరలోనే తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి విషయంపై కుకుడ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న మేకల గోదావరి...





జగిత్యాల జిల్లా ప్రతినిధి:ఫిబ్రవరి 5)ధర్మపురి 7వ వార్డు అభ్యర్థి మేకల గోదావరి ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. 7 వ వార్డు లోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు అభివృద్ధి జరగాలంటే బిజెపి కమలం పువ్వు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను మేకల గోదావరి కోరుకుంటున్నారు.

# 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జోరుగా ప్రచారం..





జగిత్యాల జిల్లా ప్రతినిధి:ఫిబ్రవరి 5 ఈనెల లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి మున్సిపాలిటీలో 6వ వార్డ్ నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ముదుసుల ప్రశాంత్ గెలుపు కోసమై గురువారం కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ధర్మపురి మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపాలిటీ నీ స్వర్ణ యుగముగా మారుస్తాం.. ఎమ్మెల్యే జిఎంఆర్



దేవరకద్ర ఫిబ్రవరి 5 దేవరకద్ర మున్సిపాలిటీని స్వర్ణ యుగముగా మారుస్తామని అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అంతకుముందు రైల్వే స్టేషన్ లో ఉన్న ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ. గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైఫల్యాలను ఎండగడుతూ, బిఆర్ఎస్, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని,పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆయన పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని దేవరకద్ర ప్రజానీకానికి పిలుపునిచ్చారు. దేవరకద్రలో మినీ ఫంక్షన్ హాల్ మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గత పాలనకు ఈ పాలనకు చాలా తేడా ఉన్నదని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ఆయనలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజల గూడా గ్రహించి ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి టిఆర్ఎస్ చెప్పే మాటలకు మోసపోకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపుకై కృషి చేయండి.. ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు శివ నారాయణ



దేవరకద్ర ఫిబ్రవరి 5 ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో దేవరకద్ర మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు శివ నారాయణ కోరారు. గురువారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 4 వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఉమా రాజు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి 12 వార్డులలో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వారు ఇంటింటికి ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తమకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు దేవన్నసాగర్, నియోజకవర్గ బిజెపి ఇంచార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మరియు భద్రాచలం డివిజన్ల సూపర్వైజర్లతో డివిజనల్ సమీక్షా సమావేశాలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



భద్రాద్రి జిల్లా ఫిబ్రవరి 05పినపాక నియోజకవర్గ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొత్తగూడెం మరియు భద్రాచలం డివిజన్ల సూపర్వైజర్లతో డివిజనల్ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యక్రమాల వారీగా మరియు ఆరోగ్య సూచికల వారీగా పనితీరు సమీక్షపై దృష్టి సారించారు.



తక్కువ పనితీరు ఉన్న సౌకర్యాలు ఆరోగ్య సూచికలను మెరుగుపరచడానికి వారి పనిని మెరుగుపరచుకోవాలని సూచించబడ్డాయి, లేకుంటే నియమాల ప్రకారం చర్యలు తీసుకుంటారు. సాధారణ ఆరోగ్య సంరక్షణ పద్ధతులు కూడా చర్చించబడ్డాయి. ఒత్తిడి నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను మరియు ఒత్తిడిని నియంత్రించడం రక్తపోటును ఎలా తగ్గించడంలో సహాయపడుతుందో ణవీ&నూ వివరించారు. సాధారణ ఆరోగ్య అవగాహన కోసం "ఽఎజుచీూఎజు" భావనను కూడా ఆయన వివరించారు: ఎ దంతాలు మరియు నాలుక ఎ తల, జుట్టు, గుండె మరియు చేతులు జు చెవులు మరియు కళ్ళు చీ ముక్కు మరియు గోర్లు ూ చర్మం, వెన్నెముక, కడుపు, ఒత్తిడి మరియు నిద్ర ఎ గుండె జు సరిగ్గా తినండి.ూా చీజణ డాక్టర్ మధువరన్ సికిల్ సెల్ స్క్రీనింగ్ స్థితిని సమీక్షించారు మరియు స్క్రీనింగ్ కవరేజీని పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ూా మలేరియా డాక్టర్ స్పందన మలేరియా-ప్రభావిత/అంటువ్యాధి ప్రాంతాల గురించి వివరించారు మరియు సర్వేలు నిర్వహించడం మరియు స్ప్రేయింగ్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయడంపై దృష్టి సారించారు.ూా చీజుూ డాక్టర్ బి. పుల్లా రెడ్డి ఎదీ పరీక్షలను పెంచాల్సిన అవసరాన్ని వివరించారు,మరియు స్పార్శ్ లెప్రసీ అవగాహన ప్రచారాలను (జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు) తప్పకుండా నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. సున్నా లెప్రసీ కేసులను నివేదించే సౌకర్యాలు ముందస్తుగా గుర్తించేలా రోజువారీ స్క్రీనింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ×ఎశూ పోర్టల్ను నవీకరించడం తప్పనిసరి చేయబడింది. కొత్తగూడెం డివిజన్లో పాము కాటు కేసులు మరియు జంతువుల కాటు కేసులు తక్కువగా నివేదించబడ్డాయని గమనించబడింది; పర్యవేక్షకులను సరిదిద్దాలని మరియు సరైన నివేదికను నిర్ధారించాలని ఆదేశించారు. సూపర్వైజర్లు క్రమం తప్పకుండా హాస్టల్ సందర్శనలను కొనసాగించాలని మరియు నివేదికలను సమర్పించాలని కూడా ఆదేశించారు. సమావేశంలో నెలవారీ పురోగతి నివేదికలను సేకరించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి. పుల్లా రెడ్డి చీజుూ), డాక్టర్ మధువరన్ చీజణ), డాక్టర్ స్పందన మలేరియా), మరియు డాక్టర్ బి. ప్రసాద్ (ణఎ. ణవీ&నూ) పాల్గొన్నారు.

# 6 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కాటం అనిత ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 5 దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 6 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాటం అనిత,గురువారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాననిఆమె చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చింతిర్యాల పంచాయితీ ని అభివృద్ధి పదంలో నడిపిస్తా... సర్పంచ్ ఎనిక ఉషారాణి..

భద్రాద్రి జిల్లా ఫిబ్రవరి 05పినపాక నియోజకవర్గ సర్పంచ్ గా ఎన్నికైన అతికొద్ది కాలంలో లోనే




పంచాయితీలోని మూడు గ్రామాల ప్రజలకు ఎన్నో మెరుగైన సేవలు అందిస్తూ ప్రత్యర్థుల సైతం మన్నలు పొందుతు అభివృద్ధి పదం లో దుసుకుపోతున్న సర్పంచ్ ఎనిక రవి ఉషారాణి ఉప సర్పంచ్ యక్కటి పున్నరెడ్డి... గత కొన్ని రోజులు గా చింతిర్యాల మెయిన్ రోడ్డు మరమ్మతులు చేపించి ఈ రోజు నుండి పంచాయితీలో భాగమైన కట్టాంవారిగూడెం, మంగళచెలక, చింతిర్యాల గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను చెత్తను శుభ్రపరుస్తూ డోజర్ తో లెవెల్ చేస్తూ పరిశుభ్రత కు పెద్దపేట వేస్తూ ప్రజలకు సౌకర్యవంతంగా అభివృద్దె ప్రధాన ధ్యేయంగా పనులను పర్యవేక్షిస్తూ ప్రజల ఆదరణ అభిమానాలను పొందుతున్నారు . ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ యక్కటి పున్నరెడ్డి మాజీ గొల్లగూడెం ఎంపీటీసీ ఎనిక రవి బాబు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబెర్ సంతపురి సతీష్ కుమార్, పంచాయితీ సెక్రటరీ రమేష్, పంచాయితీ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార గోదామును సందర్శించిన జిల్లా అధికారి..



దేవరకద్ర ఫిబ్రవరి 5 దేవరకద్ర మండలం,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, మరియు మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్, గురువారము సందర్శించడం జరిగింది.సందర్శనలో భాగంగా రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో యూరియా విక్రయం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే జరుగుతున్నది. యూరియా కొనుగోలు చేయవలసిన రైతు గూగుల్ ప్లేస్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని మీ యొక్క మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యే , మీ యొక్క పాటాదారు పాసు పుస్తకం ఎంటర్ చేసి వచ్చిన ఓటీపీ ద్వారా ఈ సీజన్ లో రైతులు వేయబోయే పంట వివరాలను నమోదు చేస్తే సీజన్ కు సంబంధించిన యూరియా ఎలిజిబులిటీ రైతు కు చూపించడం జరుగుతుంది. తదనంతరం రైతు ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్షన్ ఎంటర్ చేసిన యెడల జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉన్నది అనేది రైతు కు కనిపించడం జరుగుతుంది. రైతు తనకు అందుబాటులో ఉన్న మండలం మరియు డీలర్ ను ఎంచుకుని బుక్ చేసుకునే సదుపాయం కలదు. ప్రభుత్వం ఈ యాప్ అందుబాటులో కి తేవడం వలన ఎరువుల దుకాణం దగ్గర రైతులు బారులు తీరే పరిస్థితి కానీ, యూరియా దొరకక రైతులు వెనుదిరిగి పరిస్థితి కానీ అలాగే రైతులు యూరియా కోసం తమ సమయం వృధా కాకుండా ఇంటి వద్ద నుండే బుక్ చేసుకొని 24 గంటల వ్యవధిలో కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది.తదనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, తెలియపరుస్తూ యాప్ మొదలు అయిన నాటి నుంచి నేటి వరకూ మహబూబ్నగర్ జిల్లాలో 63430 మంది రైతులు 230471 యూరియా బస్తాలను బుక్ చేసుకొని కొనుగోలు చేయడం జరిగింది. అలాగే నేడు అనగా తేదీ 05-02-2026 నాడు 25675 యూరియా బస్తాలు ఇంకను రైతులకు బుక్ చేసుకోవడానికి వీలుగా అందుబాటులో ఉన్నాయి అని వారు తెలిపారు.

# తరగతి గది నుంచి బయట ప్రపంచాన్ని చూసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 05పినపాక నియోజకవర్గ ప్రతినిదితరగతి గదిలో పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, బయట ప్రపంచంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలు ఆలోచించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకమని ఆయన తెలిపారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న "ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్" బూట్ క్యాంప్ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపేలా ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అలాంటి ప్రాజెక్టులను ఉత్పత్తుల రూపంలోకి తీసుకువచ్చే దిశగా విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ బూట్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ బూట్ క్యాంప్ ద్వారా ఉపాధ్యాయులు పొందిన జ్ఞానం, అనుభవాలను తరగతి గదిలో విద్యార్థులకు అందించి, వారి సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు రూపొందించిన నవకల్పనలను ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంలో వాధ్వానీ ఫౌండేషన్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, పీఎం శ్రీ పాఠశాలలు భాగస్వాములుగా వ్యవహరించి విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నుండి విభం వ్యాస్, వాధ్వానీ ఫౌండేషన్ నుండి శ్యామ్, డాక్టర్ హెచ్. శ్రీనివాస్ వరప్రసాద్, అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# దందేపల్లిలో హైకోర్టు అడ్వకేట్ మృతి



రొద్దం మండలం పిబ్రవరి 5:రొద్దం మండలం దందేపల్లి గ్రామంలో హైకోర్టు అడ్వకేట్ అశ్వర్థ నారాయణ హార్ట్ ఎటాక్ తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న హిందూపురం ఎంపీ పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్ గురువారం వారి స్వగ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, అడ్వకేట్ నాగేంద్రప్ప, రామాంజనేయులు, రాము, తెలుగ యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నేలపాడు పరేడ్ గ్రౌండ్‌లో సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశం



భోగాపురం 2026.ఫిబ్రవరి.5అమరావతి నేలపాడు పరేడ్ గ్రౌండ్లో సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ & నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని చేపడుతున్న సాగునీటి అభివృద్ధి కార్యక్రమాలు, నీటి వనరుల సమర్థ వినియోగం, అలాగే




సాగునీటి సంఘాల కీలక పాత్రపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.బంగార్రాజు మాట్లాడుతూ, రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో పారదర్శకత, స్థానిక సాగునీటి సంఘాల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రైతుల అవసరాలను గుర్తించి, నీటి పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల సాగునీటి సంఘాల అధ్యక్షులు, నాయకులు, రైతులు పాల్గొని తమ సమస్యలు, సూచనలు వ్యక్తం చేశారు.

# ఆంధ్ర యూనివర్సిటీకి బాంబు బెదిరింపు పోలీసుల హై అలర్ట్



ఆంధ్ర యూనివర్సిటీలో బాంబు పెట్టినట్లు వచ్చిన ఒక ఈమెయిల్ వర్సిటీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి యూనివర్సిటీ అధికారిక మెయిల్ ఐడీకి ఈ బెదిరింపు సందేశం రావడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే త్రీటౌన్ పోలీసులు, బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్తో రంగంలోకి దిగారు. ప్రధానంగా ఉమెన్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ కార్యాలయంతోపాటు పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. యూనివర్సిటీ ప్రాంగణమంతా ప్రస్తుతం పోలీసుల ఆధీనంలో ఉంది. అణువణువూ తనిఖీ చేస్తున్నట్లు సీఐ పైడయ్య తెలిపారు. ఈ మెయిల్ ఎక్కడి నుండి వచ్చింది ? దీని వెనుక ఉన్నది ఎవరు ? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది ఎవరూ ఆందోళన చెందవద్దని,భద్రతా చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు...

## 4వ వార్డు బి ఆర్ఎస్ అభ్యర్థి చెరువు మీది నరసింహ జోరు ప్రచారం..



దేవరకద్ర ఫిబ్రవరి 5: మున్సిపాలిటీ కేంద్రంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్గా బి ఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న చెరువు మీది నరసింహ గురువారము జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కర్ణం రాజు, గుల్లగుంట నరసింహ, కర్ణం రఘు, నరేష్, సత్తి, బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సకలజనులకు సంక్షేమం అందించిన కేసీఆర్ ను చూసి కారుకు ఓటు వేయండి

కాంగ్రెస్ మోసపూరిత ప్రకటనలు ప్రజలు నమ్మలేరని విమర్శ

మున్సిపల్ ఎన్నికల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేసిన

బీఆర్ఎస్ 12 వ, వార్డు అభ్యర్థి ఎమ్మెస్ నటరాజన్

ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని గుర్తు చేశారు



రంగారెడ్డి జిల్లాన్యూస్,ఫిబ్రవరి, 05.షాద్ నగర్, మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా గురువార ము ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం కేసీఆర్ పాలనలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి సహకారంతో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో మన కండ్ల ముందు కనిపిస్తుందని, వార్డు ప్రజలకు తెలియ చేశారు. ఈ ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయ కులుడొల్లిరవీందర్, ఆకులశ్రీను,తెలంగాణ ఉద్యమ నాయ కుడు మల్గారి రమేష్, మేడిగ వీరేష్, సుశాంత్, గడ్డం నరేష్ కాలనీ యువనాయకులు పాల్గొనారు...

## షాద్ నగర్ మున్సిపాలిటీ లో 5వ వార్డు (సోలిపూర్) లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

బీఆర్ఎస్ లో చేరిన సోలిపూర్ గ్రామస్థులు



రంగారెడ్డి ,ఫిబ్రవరి, 05.షాద్ నగర్ మున్సిపాలిటీ 5వ వార్డు సోలిపూర్ లో బీఆర్ఎస్ విజయం ఖాయమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం రోజున పట్టణం లోని పార్టీ కార్యాలయంలో స్థానిక బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో చేరుతున్న నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ కుటుంబంలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదవ వార్డు అభ్యర్థి అశ్విని ప్రవీణ్ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమాన్ని గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కావలి సురేష్ చీపిరి సురేష్, హరీష్, మహేందర్, శ్రీశైలం, కావలి వెంకటేష్, గడ్డం నవీన్, పి. విష్ణు శేఖర్, వై. మహేష్, శ్రీధర్, కావలి మల్లేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంఛార్జీ బైకని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ పెంటనోళ్ళ యాదగిరి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, నాయకులు అంజనేయులు గౌడ్, దూలయ్య, రమేష్ యాదవ్, నందు యాదవ్ చందర్ నాయక్, వెంకటేష్ కిషన్ నాయక్, సోమ్లా నాయక్, నర్సింలు యాదవ్, మంగ్య నాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ఎస్ కార్యకర్తలు..



దేవరకద్ర ఫిబ్రవరి 5దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అయిన వడ్ల రత్నయ్య చారి, మరికొందరు గురువారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని చూసి తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రఘువర్మ, గోవర్ధన్ రెడ్డి, కోన రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో

23వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ పర్యటన




కళ్యాణదుర్గం ఫిబ్రవరి 5:కళ్యాణదుర్గం పట్టణంలోని 23వ వార్డు (నీ ఎస్.సి కాలనీ) లో మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ ఉదయం (శుక్రవారం )పర్యటించారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ తో కలిసి ఈ వార్డు సందర్శన చేపట్టారు. ప్రజా సమస్యల గుర్తింపు – అభివృద్ధిపై హామీపర్యటనలో భాగంగా చైర్ పర్సన్ వార్డులోని వీధుల్లో తిరుగుతూ, స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు, తాగునీరు మరియు ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న మురికి నీటి కాలువలను, అపరిశుభ్ర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.వార్డులో కావలసిన అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి, త్వరలోనే సమస్యలను పరిష్కరించి వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ పూజారి మహేష్, వార్డ్ ఇంచార్జ్ ప్రసాద్, అధ్యక్షుడు శ్రీనివాసులు, రమేష్,మాబూ, గోపి, నాగేంద్ర, హనుమంత రాయుడు, చాంద్ బాషా, తిమ్మరాజు, నాగేంద్రబాబు,పూజారి మహానంద, పూజారి శ్రీరాములు, కూనే విజయ్ మరియు ఇతర నేతలు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఓటుతో ఆశీర్వదించండి.. 15 వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా.

15వ వార్డు కౌన్సిలర్ మీది గడ్డ శ్రీనివాస్.

15 వ వార్డులో ఊపందుకున్న ప్రచారం.

.ఓటర్ల నుండి భారీ స్పందన



లోకల్ గైడ్ పరిగి. 15 వ వార్డులోని ఓటర్లు తనను ఆశీర్వదించి మున్సిపల్ కౌన్సిల్ కు పంపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వార్డును పట్టణంలో అన్ని వార్డుల కన్నా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని 15వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ మీది గడ్డ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలో వార్డు పెద్దలతో కలిసి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15వార్డు కౌన్సిలర్ మీది గడ్డ శ్రీనివాస్ తో పాటు బాబూరావు, బిఆర్ ఎస్,నాయకులు,తదితరులు పాల్గోన్నారు. ఇంటింటి ప్రచారంలో ఓటర్ల నుంచి భారీ ఎత్తున మద్దతు వస్తుందందని కౌన్సిలర్ మీది గడ్డ శ్రీనివాస్ పేర్కోన్నారు

## రోడ్డు మలుపులో ఆటోను క్రాస్ చేసిన స్కూటీ.. తర్వాత ఏం జరిగిందంటే



జాతీయ రహదారిపై ఆటో, స్కూటీ వేగంగా వెళ్తున్నాయి. ఒక మలుపులో ఆటోను స్కూటీ క్రాస్ చేసింది. దీంతో ఆటో డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేశాడు. ఈ నేపథ్యంలో అదుపుతప్పిన ఆటో బోల్తాపడింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. భువనేశ్వర్: జాతీయ రహదారిపై ఆటో, స్కూటీ వేగంగా వెళ్తున్నాయి. ఒక మలుపులో ఆటోను స్కూటీ క్రాస్ చేసింది. దీంతో ఆటో డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేశాడు. ఈ నేపథ్యంలో అదుపుతప్పిన ఆటో బోల్తాపడింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒడిశాలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 5న జాతీయ రహదారి 55పై ఒక ఆటో, స్కూటీ వేగంగా వెళ్లాయి. రోడ్డు మలుపు వద్ద ఆటోను స్కూటీ క్రాస్ చేసింది. ఆగకుండా వెళ్లిపోయింది. కాగా, ఆటో డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. స్కూటీని ఢీకొట్టకుండా ఉండేందుకు సడన్‌గా బ్రేకులు వేశాడు. ఈ నేపథ్యంలో ఆటో అదుపుతప్పింది. రోడ్డుపై బోల్తాపడింది. అందులోని ఐదుగురు ప్రయాణికులు ఈ ప్రమాదంలో గాయపడ్డారు. స్థానికులు సహాయం కోసం ముందుకు వచ్చారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## రాయలసీమ నీటి హక్కుల కోసం సమర శంఖం పూరించిన వైసిపి

చలో పోతిరెడ్డిపాడు...




ఎల్లనూరు – ఫిబ్రవరి 5 : అనంతపురంజిల్లా పార్టీ కార్యాలయం నుండి జిల్లా ప్రయోజనాలే పరమావధిగా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలో జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై గలమెత్తి కదం తొక్కిన కార్యకర్తలు జిల్లా పార్టీ ఆఫీసు నుండి వందలాది మందితో బయలుదేరిన శ్రేణులు నీటి హక్కుల కోసం నినాదాలతో హోరెత్తించారు ఈ కార్యక్రమాన్ని సింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్ జండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి జిల్లా వైసీపీ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన సిపిఎం కార్యదర్శి సూరి




పుట్లూరు ఫిబ్రవరి 5 : పుట్లూరు మండల తాసిల్దార్ కార్యాలయం నందు సిపిఎం మండల కార్యదర్శి సూరి నిరసన చేపట్టారు ఇందులో భాగంగా వ్యవసాయ కార్మికులు మండల కమిటీ (వి.బి.జి రాంజీ) పథకాన్ని రద్దు చేసి 2006 అమలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధించాలని డిమాండ్ చేస్తూ కార్మికుల పోరాడి సాధించుకున్న 39వ కార్మిక చట్టాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్ మార్చి అమలు చేస్తున్నారు కావున రద్దు చేసిన కార్మిక చట్టాలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక వ్యతిరేకత రైతాంగ వ్యతిరేక చట్టాలను విరమించుకోవాలని ఉపాధి హామీ చట్టంలో 90% కేంద్రం ఇస్తూ ఉంటే 10 % రాష్ట్రాలు భరించేవి ( ఎం ఆర్ ఇ జి ఎస్) పథకాన్ని రద్దుచేసి (వి బి జి రాంజీ) పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకంలో 60 శాతం రాష్ట్రాలు 40 శాతం నిధులు కేటాయించాలని పేర్కొన్నది కొత్త పథకం అమలు చేస్తున్న కేంద్రం 125 రోజుల పని కల్పించారు తప్ప నిధులు మాత్రం పెంచడం లేదు ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జనరల్ సమ్మె చేయడాన్ని వ్యవసాయ కార్మిక రైతు మహిళా సంఘాలు ఇతర ప్రజా సంఘాలన్నీ పిలుపునిచ్చాయి ఈ సమ్మెలో శ్రమ చేస్తున్న ఉపాధి కూలీలు కార్మికులు పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము వ్యవసాయ మండల కమిటీ సభ్యులు టి .పెద్దయ్య నాగభూషణ్ రైతు నాయకుడు బి. శివారెడ్డి జె. పెద్దయ్య ఆదినారాయణ రఘువీరా నాగ శేషు చందు తదితరులు పాల్గొనడం జరిగింది

## కొండపి నియోజకవర్గం లోని పలు పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.22.61 కోట్లు విడుదల

సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి స్వామి

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.

**ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలేం ఫిబ్రవరి 05 : కొండపి నియోజకవర్గంలోని పలు రోడ్లకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ రూ.22 కోట్ల 61 లక్షల విడుదల చేస్తూ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. జువ్విగుంట ఉప్పలపాడు వయా శివరాయిని పేట రోడ్డుకు రూ.6 కోట్ల 7 లక్షలు, నాగిరెడ్డిపాలెం చెరుకూరు వయా పైరెడ్డిపాలెం రోడ్డుకు రూ. 2 కోట్ల 50 లక్షలు, సింగరాయకొండ రామానందపురం రోడ్డుకు రూ. 1 కోటి 73 లక్షలు, పెల్లురు వాసేపల్లిపాడు రోడ్డుకు రూ.2 కోట్ల 38 లక్షలు, కొణిజేడు పొందూరు రోడ్డుకు రూ. 2 కోట్ల 41 లక్షలు, టంగుటూరు ఆలకూరపాడు వయా మడనూరు రోడ్డుకు రూ. 3 కోట్ల 20 లక్షలు, టంగుటూరు తాళ్లపాలెం రోడ్డు రూ.1 కోటి, కామేపల్లి చీచీ కంద్రిక రోడ్డుకు రూ.2 కోట్ల 81 లక్షలు, అనకర్ల రాగలగడ్డ పాలెం రోడ్డుకు రూ.51 లక్షలు కలిపి మొత్తం రూ. 22 కోట్ల 61 లక్షలు విడుదల చేసింది. ఈ సందర్భంగా కొండపి నియోజకవర్గంలో రోడ్లకు పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.**

## శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపు తో స్పందిస్తున్న అధికారులు




కళ్యాణదుర్గం ఫిబ్రవరి 5మాకొడికి లో అక్షర యజ్ఞనికి.మేము సైతం మాకొడికి పాఠశాల అభివృద్ధి కోసం అంటూ ముందుకొచ్చిన మండల విద్యా శాఖ అధికారి– 2 శ్రీ వాణిదేవిపాఠశాల అభివృద్ధికి విద్యాశాఖ అధికారిణి అంద: రూ. 10,000 విరాళంశెట్టూరు:ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేవలం విధులు నిర్వహిస్తే సరిపోదని, సేవా దృక్పథం కూడా అవసరమని శెట్టూరు మండల విద్యాశాఖ అధికారిణి (ఎం.ఈ.ఓ–2)వాణి దేవి నిరూపించారు.మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఆమె తన వంతు సహాయంగా రూ. 10,000/- (పది వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు కి ఫోన్ పే (ఫోన్ పే) ద్వారా గురువారం అందజేశారు.ప్రశంసల జల్లుపాఠశాలలో మౌలిక వసతుల కల్పన లేదా విద్యార్థుల అవసరాల కోసం అధికారులు ఇలా స్వచ్ఛందంగా ముందుకు రావడం పట్ల స్థానికులు మరియు విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు."అధికారులు తమ వృత్తిపరమైన బాధ్యతలతో పాటు, పాఠశాలల బాగు కోసం ఇలాంటి ఆర్థిక సాయం అందించడం ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిదాయకం.స్థానిక గ్రామస్తులుదాత.వాణి దేవి (ఎం.ఈ.ఓ–2, శెట్టూరు)లబ్ధి పొందిన పాఠశాల: మాకొడికి ఉన్నత పాఠశాల మొత్తం: రూ. 10,000/ - స్వీకరించిన వారు : శ్రీనివాసులు (ప్రధానోపాధ్యాయులు)ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఎం.ఇ.ఓ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధులను పాఠశాలలోని అత్యవసర అభివృద్ధి పనులకు వినియోగిస్తామని వారు పేర్కొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాలకు కలెక్టర్ కు ఆహ్వానం.




ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో జరగనున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాలకు అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను ఎస్ ఎస్ ఎస్ ఎం టి నేతలు ఆహ్వానించారు. గురువారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. జయంతి ఉత్సవాలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జయంతి అధికారికంగా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి సి అశ్వర్త నాయక్, ట్రస్ట్ కోశాధికారి బాలా నాయక్, ట్రస్టీలు రంగుల నాయక్, ఠాగూర్ నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి. చక్రి నాయక్, జిల్లా అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ హాజరై కలెక్టర్ ను ఆహ్వానించారు. జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ మాలోల ల ను కలిసి సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ట్రష్టి లు తిప్పే నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అనంతపురం జిల్లా నాయకులు శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జర్నలిస్టుల ఐక్యతకు నూతన శంఖారావం

### తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా

### హక్కులు సంక్షేమం ఐక్యతపై నాయకుల గళం ఒకటైంది



ఖమ్మం, ఫిబ్రవరి 5 జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఐక్యత బలోపేతం, సంక్షేమ సాధన లక్ష్యాలతో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. యూనియన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేసిన వేదికగా నిలిచింది. సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎండీ ఫస్సిద్దిన్‌ను ఎంపిక చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐఎం పార్టీ కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, స్టేట్ లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ గోరెంట్ల జానకి రామయ్య హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. అతిథులను బోకేలు అందజేసి శాలువాలు కప్పి సత్కరించారు. ప్రజాస్వామ్యానికి జర్నలిజం వెన్నెముక: నున్న నాగేశ్వరరావు నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి ప్రజల సమస్యలను అధికారులకు చేరవేసే కీలక వేదికగా జర్నలిజం నిలిచిందన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా వాచ్‌డాగ్‌గా సమాజానికి దిశానిర్దేశం చేసే



బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు. బాధ్యతాయుత జర్నలిజం, నిజాయితీతో కూడిన రిపోర్టింగ్ సమాజానికి అవసరమని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తిస్తూ వారి సంక్షేమానికి మరింత ప్రాధాన్యం అవసరమని అన్నారు. ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్, అక్రెడిటేషన్ వంటి అంశాల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేయాలని సూచిస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. లీగల్ అండగా నిలుస్తాం: గోరెంట్ల జానకి రామయ్య స్టేట్ లీగల్ అడ్వైజర్ గోరెంట్ల జానకి రామయ్య మాట్లాడుతూ యూనియన్ సభ్యులకు ఎటువంటి న్యాయపరమైన సమస్యలు వచ్చినా పూర్తి స్థాయిలో అండగా ఉంటానని తెలిపారు. సమాజానికి జర్నలిస్టులు అందిస్తున్న సేవ అమూల్యమని, ప్రజా సమస్యల పరిష్కారంలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. యూనియన్ బలోపేతమే లక్ష్యం: రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే యూనియన్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అక్రెడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఇన్సూరెన్స్ వంటి సంక్షేమ అంశాలపై చట్టబద్ధ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. డిజిటల్ సహా అన్ని వర్గాల జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతతో ముందుకు సాగుతామని చెప్పారు. సభ్యులకు లీగల్ సహాయం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు. యూనియన్ అభివృద్ధికి కట్టుబాటు: జిల్లా అధ్యక్షుడు ఎండీ ఫస్సిద్దిన్ నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ఎండీ ఫస్సిద్దిన్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం సూచనలు, సభ్యుల సహకారంతో యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సభ్యుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని, ఖమ్మం జిల్లాలో యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల ఐక్యతే బలం: జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాజు కేశిరాజు జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాజు కేశిరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, అక్రెడిటేషన్, ఇన్సూరెన్స్ అంశాలపై యూనియన్ తరఫున నిరంతర కృషి కొనసాగుతుందని తెలిపారు. సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించి సంఘటితంగా ముందుకు



సాగితే యూనియన్ మరింత బలపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్టేట్ ఈసీ మెంబర్ సామల ప్రవీణ్, సత్తుపల్లి డివిజన్ ప్రెసిడెంట్ ధూపాటి నరేష్ రాజు సహా ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ భూలోకమ్మ ఆలయ నిర్మాణానికి రూ.10,116 విరాళం

## కేపీ అగ్రహారంలో గోకాడ సత్యవతి కుటుంబం సేవాభావం



బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 5 బుచ్చయ్యపేట మండలం కేపీ అగ్రహారంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ భూలోకమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం పాల సంఘం డైరెక్టర్ గోకాడ సత్యవతి, వారి కుమారుడు శ్రీనివాసరావు రూ.10,116 నగదు విరాళంగా అందజేశారు. గ్రామ దేవత ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని దాతలు పేర్కొన్నారు. ఈ విరాళాన్ని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దేవర అప్పారావు, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీను స్వీకరించారు. భూలోకమ్మ ఆలయ నిర్మాణం శరవేగంగా కొనసాగుతుండగా, గ్రామస్థుల సహకారంతో ఆలయ పనులు త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, శ్రీ భూలోకమ్మ అమ్మవారి ఆశీస్సులతో గోకాడ సత్యవతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తులు, దాతల సహకారంతో గ్రామ దేవత ఆలయం మరింత వైభవంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేల్పూర్ సాయిబాబా దేవాలయంలో మహా అన్నదానం



వేల్పూర్, ఫిబ్రవరి 5: బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి వేల్పూర్ రెవెన్యూ శివారులో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం దివంగత బిల్ల లక్ష్మిభాయి -దివంగత బిల్ల గంగారాం (వేల్పూర్), కుటుంబ సభ్యులు సూర సుప్రియ- ప్రవీణ్ (వనపర్తి-అమెరికా), సమీహ, సంహిత వారి పరివారము సంపూర్ణ



అన్నదానం చేశారు. ధర్మోరకు చెందిన బాస రమ్య-ఆకాశ్,
బాస రాధ- రాజేశ్వర్, ఆర్మూర్ కు చెందిన జ్యోతి-చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు అన్నదాతలుగా నిలిచారు. ఆలయ అర్చకుడు అనురాగ్ పాండే సంపూర్ణ అన్నదాతలను, శాశ్వత అన్నదాతలను, అన్నదాతలను ఆశీర్వదించి ప్రసాద వితరణ చేశారు. భజన కళాకారులు భజనలు చేస్తూ ఏమి జేతురా నాదులింగా నల్లా నల్లానివాడు నామాలు గల్లవాడు, గోవర్ధనగిరి ఎక్కి గోవుల గాసినోడు అంటూ పాటలు పాడుతూ పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవలో ఆలయ కమిటీ సభ్యులు, భజన కళాకారులు, సాయి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటి కాదు.. ప్రజాసంక్షేమమే ముఖ్యం

## 4 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి భూక్య రాంబాయి



కల్లూరు ఫిబ్రవరి 5 ఎన్నికలప్పుడు హడావుడి ప్రచారాలు కాకుండా ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలన్నదే తన లక్ష్యమని అందుకు అనుగుణంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారా కౌన్సిలర్ గా పోటీ చేస్తే ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఉంటుందని 4 వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భూక్య రాంబాయి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సామాన్యుడికి సంక్షేమ పథకాలు కేవలం కాంగ్రెస్ ద్వారానే అందుతాయని తరతరాలుగా వస్తున్న కాంగ్రెస్ చరిత్ర పరిశీలిస్తే అర్థమవుతుందని అన్నారు. నిరుపేద కుటుంబాలలో తింటానికి తిండి లేక నాసిరకం బియ్యం తినలేక ఇబ్బంది పడుతున్న వారికి తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం అందించడం అనేది గొప్ప విషయమన్నారు.గతంలో ఎన్నో కుటుంబాలు విద్యుత్ బిల్లులు



కట్టలేక చీకటి గదిలో గడిపిన రోజులు తనకి ఇంకా గుర్తున్నాయని ప్రస్తుతం ఉచిత కరెంటుతో నిరంతరం వెలుగులో ఉంటూ నిర్భయంగా ప్రజల జీవిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు కౌలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రస్తుతం కౌలు రైతులకు బోనస్ ఇస్తూ వారి ఆర్థిక భరోసాకు రక్షణగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఆరు దశాబ్దాలు గుర్తుండి పోయాలా ఉన్నాయని ఆ సంక్షేమ పథకాలే నన్ను పోటీ చేయడానికి ఆకర్షించాయని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం నన్ను గౌరవించి, గుర్తించి బి ఫామ్ ఇయ్యడం ఆనందంగా ఉందని అన్నారు.తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని అన్నారు. అధికారంలో ఉన్నాం కాబట్టి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలంటే తనను ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపిస్తే 100% అభివృద్ధి చేసి చూపిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు.

## ఎర్ర జెండా సామాన్యులకు అండ పట్టం కట్టండి

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కౌన్సిలర్ ను గెలిపించండి

### ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఎం సిపిఎం పార్టీ అభ్యర్థి ఆర్ శ్రీనివాసులు.



నాగర్ కర్నూల్ / ఉమ్మడి జిల్లా మున్సిపాలిటీ ఎన్నికలలో రెండో వార్డ్ సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కార్మిక కర్షక పోరాటాల రథసారధి అలుపెరుగని పోరాట నాయకుడు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ గకి 11వ తేదీ జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై చాటకూలీల కార్మికుల సమస్యలపై హమాలీ కార్మికుల సమస్యలపై పేద ప్రజల ఇండ్ల సమస్యల పరిష్కారం



కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి న కార్మిక పోరాట నాయకుడు ఆర్ శ్రీనివాస్ అని ఆయన అన్నారు.ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం అనేక రకాల పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు పెన్షన్స్ రేషన్ కార్డులు మంచినీటి సమస్య విద్యుత్తు లైట్లు రోడ్లు డ్రైనేజీ ప్రధానంగా ఊరి చివర వరకు డ్రైనేజీ నిర్మాణం కోసం పోరాటాలు నిర్వహిస్తామని ఆయన సందర్భంగా ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు గీత మాజీ ఎంపిటిసి యాదయ్య సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పోదీల రామయ్య తారా సింగ్ జిల్లా నాయకులు మధు నాయకులు కాశన్న నరసింహ కురుమయ్య శ్రీనివాసులు చారి సురేందర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను జైల్లో వేయాలి.



తెలంగాణ రాష్ట్రం : ఫిబ్రవరి : 05: రాష్ట్ర ఇన్ ఛార్జ్: మరో ఎనిమిదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లలో ఏమి చేసామో చెబితే టిఆర్ఎస్ నేతల గుండెలు పగులుతాయని చొప్ప దిండి సభలో ఆయన అన్నారు. డెబ్బై వేల ఉద్యోగాలు, ఇరువై ఐదు లక్షల ఇందిరమ్మ ఇళ్లు లు, అదేవిధంగా ఇరవై ఐదు లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్ తమపై రాంకె లేయటం కాదని , కాలేశ్వరంపై సి.బి.ఐ విచారణ చేసి కెసిఆర్ ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## గడపగడపకు తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని జీవన్ రెడ్డి ప్రచారం



ఆర్మూర్ టౌన్, ఫిబ్రవరి 5: ఆర్మూర్ మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. అన్ని వార్డుల్లో గులాబీ శ్రేణులుప్రచారాని హోరెత్తిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆర్మూర్ లో జెట్ స్పీడ్ లో "కారు" పరుగులు పెడుతోంది. ఆర్మూర్ మునిసిపాలిటీని ఎలాగైనా కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్ని వార్డుల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గడప గడపకు తిరిగి గత పదేళ్లలో ఎమ్మెల్యేగా తాను ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని జీవన్ రెడ్డి అర్థిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం ఆర్మూర్ పట్టణంలోని 10వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ నయిమ్ను, 28వ వార్డ్ లో నజియా తాసిన్ (అజీమ్) ను,29వ వార్డ్ లో మల్యాల వందన మాణిక్యం (రాజా బాబు) ను, 36 వ వార్డ్ లో మందుల స్వప్న (పోశెట్టి) ను, 01వ వార్డ్ లో ఉజ్మ



వావబ్ (అమ్జద్) ను, 14వ వార్డ్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంజూమ్ నుజాహత్(మాలిక్ బాబా)ను , 17 వ వార్డ్ లో బేగం రహమత్ ఉన్నిస (నదీమ్)లను గెలిపించి ఆర్మూర్ మునిసిపల్ పీఠాన్ని ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ కు కట్టబెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాగా అన్ని వార్డుల్లో ప్రజలు జీవన్ రెడ్డికి అఖండ స్వాగతం పలికారు. అన్ని వర్గాల ప్రజలు మేళతాళ్లాలతో పెద్ద ఎత్తున చేసిన స్వాగత ప్రదర్శనలో మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలతో పాల్గొని సందడి చేశారు. ఇదిలావుండగా ప్రతీ రోజు కాంగ్రెస్, బీజేపీ ల నుంచి వందలాది మంది జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడం తో గులాబీ శ్రేణుల్లో నయా జోష్ కనిపిస్తోంది.

## పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని

## తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

వేలేరుపాడు ఫిబ్రవరి 5 2026, సిపిఎం రాష్ట్ర పార్టీ మరియు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, కొత్తగా తీసుకొచ్చినటువంటి వికసిత్ భారత్ గ్యారంటీ రోజు గర్ ఆజివిక మిషన్( గ్రామీణ ) పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చింది. దీన్ని రద్దు చేయాలని కోరుతూ తహసిల్దార్ ఆఫీసుల వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో స్థానికంగా ఉండేటటువంటి సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీ గా ఎమ్మార్వో ఆఫీస్ వరకు వెళ్లారు. అనంతరం ధర్నా కార్యక్రమం మడివి దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి ఎన్ వి డి ప్రసాదు హాజరై వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పథకం వచ్చిందంటే ఆనాటి యూపీఏ ప్రభుత్వం పై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెచ్చి ఈ పథకాన్ని అమలు చేయించారని, ఈ పథకం అమలు వల్ల వ్యవసాయ కార్మికులకు పని గ్యారంటీ కలిగిందని, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులకు బేరమాడే శక్తి పెరిగిందని, వేతనాలు పెరిగాయని, మహిళలకు పురుషులతో సమాన వేతనం వచ్చిందని, భూస్వాముల ఆధిపత్యానికి గండి పడిందని, గ్రామీణ ప్రాంత పేదలలో ఆత్మస్థైర్యం పెరిగిందని గుర్తు చేశారు. మోడీ తెచ్చిన 2025 చట్టాన్ని రద్దు చేయాలని, పాత ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు, ఇతర వృత్తిదారులకు పని కల్పించి, ఆకలి చావులు నివారణకు, వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేయడాని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయటానికి పూనుకున్నదని ఆయన విమర్శించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కి డిమాండ్స్ తో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కారం వెంకట్రావు, గుమ్మల నర్సయ్య, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడకం ఏసుబాబు, కరటం ప్రకాష్, రాంబాబు, సత్యం మడివి బుల్లెమ్మ, సీత, మహాలక్ష్మి, ప్రసాద్, లింగయ్య తదితరులు ఉన్నారు.

## లక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహించిన

# కంబాల శ్రీనివాసరావు



గోకవరం, ఫిబ్రవరి 5, (ప్రతినెల సంకష్టహర చతుర్దశి పర్వదినం పురస్కరించుకొని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు శ్రీమతి పద్మావతి దేవి రంగా రత్నం దంపతుల ఆధ్వర్యంలో స్థానిక సీఎండీ కార్యాలయం వద్ద అర్చకులు డాక్టర్ వల్లూరు జగన్నాధ రావు శర్మ గణపతి హోమాన్ని నిర్వహించారు దీని విశిష్టత ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రతి సంవత్సరం పాడిపంటలు బాగా పండాలని అన్నదాతలు వ్యాపారస్తులు కార్మికులు, కర్షకులు అన్ని రంగాల వారు ఆయురారోగ్యాలతో ఉండాలని సంకల్పంతో ప్రతినెల లోక కన్యాలను అర్థం లక్ష్మీ గణపతి హోమం శ్రీనివాసరావు దంపతులు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బిజెపి నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అడ్వకేట్ స్వప్న కు మద్దతుగా కామారెడ్డి బార్ అసోసియేషన్

### స్వప్నను చంపిన వాళ్లను కఠినంగా శిక్షించాలి

### న్యాయవాదులకు రక్షణ ఏది?




కామారెడ్డి జిల్లా జనవరి 5 కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ చౌరస్తా వద్ద కోర్టు దగ్గర నుండి ర్యాలీగా వచ్చి ధర్నా మరియు నిరసన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నంద రమేష్ ఆధ్వర్యంలో 50 మంది అడ్వకేట్లు విధులు



బహిష్కరించి నిజాంసాగర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసినారు. స్వప్న అడ్వకేట్ ను చంపిన విషయంలో అడ్వకేట్ల పై దాడులకు నిరసనగా అడ్వకేట్లకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి చాలాసార్లు అడ్వకేట్ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరడం జరిగిందని . ఇది ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులుధామోదర్ రెడ్డి జగన్నాథం. దేవరాజ్ గౌడ్ .శ్రీధర్. బిక్షపతి. బట్టు అఖిల్ .లక్ష్మణరావు వెంకటరమణ మహిళా న్యాయవాదులు లతా రెడ్డి.షబానా బేగం అడ్వకేట్లు పాల్గొన్నారు

## ఆలేరు లో జోరుగా ఎన్నికల ప్రచారం - పాల్గొన్న బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 5 ఆలేరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండో రోజు కూడా జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలుసుకొని ఓటును అభ్యర్థించారు. ఆలేరు మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు 12 సీట్లు కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుంటుందని ఆయన ,మా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని తెలిపారు. అలాగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రధానంగా రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తూ సాగుకు అవసరమైన ఆర్థిక భద్రతను కల్పిస్తోంది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టి వారి దైనందిన ఖర్చులను తగ్గించింది. పేద కుటుంబాలకు ఉపశమనం కలిగించేలా రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తూ గృహ వ్యయాన్ని తగ్గిస్తోంది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టింది. విద్య, వైద్యం రంగాలకు అధిక ప్రాధాన్యత



ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను బలోపేతం చేస్తోంది. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. అలాగే దళితులు, బీసీలు, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోంది. మున్సిపాలిటీలో రహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది.

# బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల

- మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత.

- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: మున్సిపల్ ఎన్నికల వేళ భారత రాష్ట్ర సమితి పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. గురువారం తాండూరు పట్టణంలోని పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యతనిస్తూ మేనిఫెస్టో విడుదల చేశారు.అనంతరం మేనిఫెస్టో అంశాలను వివరిస్తూ... తాండూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే బిఆర్ఎస్ లక్ష్యమని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు పంజుగల శ్రీశైల్ రెడ్డి గారు, డాక్టర్ సంపత్, చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఏర్పాట్లకు పక్క ప్రణాళిక రూపొందించాలి...

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఫిబ్రవరి-05:(లోకల్ గైడ్)పుష్కర ఏర్పాట్లకు పక్క ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల సమయంలో మంథని లో పుష్కర స్నానం చేసిన భక్తులు మిగిలిన దేవాలయాలను దర్శించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గత పుష్కరాల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ లు బి.గంగయ్య, సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇ.వై.టీం. తహరిం ఖాన్, జై దీప్ ,మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నన్ను నాయకురాలిని చేయండి. సేవకురాలిగా ఉంటూ సమస్యలు పరిష్కరిస్తా.

- కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ చందన.

- 36 వార్డులో జోరుగా ఇంటింటి ప్రచారం.



లోకల్ గైడ్/ తాండూర్: ఈనెల 11న జరిగే మున్సిపల్ పోరులో మీ విలువైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే, ఐదు సంవత్సరాలు... మీ సేవకురాలిగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ 36వ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీ చందన వార్డు ప్రజలకు తెలిపారు. గురువారం వార్డు ప్రజలతో కలిసి ఇంటిది ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీ చందనకె మా ఓటు అంటూ మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... 36 వార్డులో డ్రైనేజీ సిసి రోడ్లు రేషన్ కార్డులు పెన్షన్లు అంటే సమస్యలు కళ్ళకు కనిపిస్తున్నాయి. తాను గెలిచిన వెంటనే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు మీ అమూల్యమైన ఓటు ద్వారా మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ కలాల్ చంద్రశేఖర్, అంతారం సంతోష్ ముదిరాజ్, మల్లన్న, సర్దార్ ఖాన్, బసవరాజు, నరసింహ, వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ముందుకెళ్లాలి.

- పార్టీ ముఖ్య నాయకులకు రోహిత్ రెడ్డి దిశా నిర్దేశం.

- పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృత పర్యటన.



లోకల్ గైడ్/తాండూర్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 36 వార్డులకు సంబంధించిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దిశ నిర్దేశం చేశారు. గురువారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 3, 4, 5, 6వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలను కలిశారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేసి, బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు.. 3 వ వార్డు నిషత ఉన్నీసా, 4వ వార్డు అనూషా భాయి, 5 వ వార్డు ఇర్ఫానా బేగం, 6 వ వార్డు అనిల్ లను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ క్రమంలో వార్డుల్లో పలువురు ముఖ్య వ్యక్తుల నివాసాలకు వెళ్లి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.

## పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు....

# రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్




పెద్దపల్లి, ఫిబ్రవరి 05:(లోకల్ గైడ్)పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, గోదావరిఖని ఏసీపి రమేష్,ఈ సెక్షన్ సూపర్డెంట్ విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో గులాబీ జెండా రెపరెపలు

చైర్ పర్సన్ అభ్యర్థి కాసాని నాగ శేష పద్మ విజయమే లక్ష్యంగా ప్రచార హోరు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల వేళ రాజకీయం వేడెక్కింది. బిఆర్ఎస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థి కాసాని నాగ శేష పద్మ ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు ఎన్నికల రంగంలో దూసుకుపోతున్నాయి. ముఖ్యంగా 8వ వార్డులో నిర్వహించిన విస్తృత ప్రచారానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. రాజకీయాలకు కొత్త పరిచయమే అయినా, ప్రజలతో మమేకమవుతున్న తీరు చూస్తుంటే ఆమె విజయం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. భర్త కాసాని చంద్రమోహన్ ప్రోద్బలం, మామ కాసాని వెంకటేశ్వరరావు సహకారంతో ఎన్నికల బరిలో నిలిచిన నాగ శేష పద్మ, అశ్వారావుపేట రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటి నుండి ఒక లెక్క అన్న చందంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ఆమె అడుగులు వేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మరియు ఎన్నికల ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ సారధ్యంలో కారు పార్టీ ప్రచారం జైత్రయాత్రను తలపిస్తోంది. అశ్వారావుపేటలోని 22



వార్డుల్లోనూ పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ కుయుక్తులను చిత్తు చేస్తూ, అభివృద్ధి మంత్రంతో బిఆర్ఎస్ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి. ప్రచారంలో భాగంగా నాగ శేష పద్మ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు సమస్యల కోసం నా ఇంటి గుమ్మం తొక్కడం కాదు, ఫిర్యాదు అందితే నేనే మీ గుమ్మం ముందుకు వస్తాను అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. గెలిచిన వెంటనే అశ్వారావుపేట మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, విస్తృతమైన సేవలు అందిస్తానని ఆమె వాగ్దానం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జూపల్లి రమణారావు, పద్మజ, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, సంకా ప్రసాద్ వంటి సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయానికి బాటలు వేస్తున్నారు. ప్రత్యర్థుల మోసపూరిత హామీలను నమ్మే స్థితిలో ఓటర్లు లేరని, అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అభివృద్ధికి చిరునామాగా నిలిచే బిఆర్ఎస్ పార్టీని, చైర్ పర్సన్ అభ్యర్థి నాగ శేష పద్మను మరియు వార్డు కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకత్వం కోరుతోంది. ప్రచార కార్యక్రమాలలో బిఆర్ఎస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు.

# సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలు సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పరిశీలించారు.పట్టణంలోని స్థానిక బజార్ ఏరియా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల,2,14,15,16 వార్డులకు



చెందిన పోలింగ్ స్టేషన్ లను ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిబంధనలు ఖచ్చితంగా పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.పోలింగ్ స్టేషన్ కు వచ్చే ఓటర్లకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట మున్సిపల్ కమిషనర్,బెల్లంపల్లి ఏసిపి,వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు సిబ్బంది ఉన్నారు.

# చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డిసిపి




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05(లోకల్ గైడ్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకొని పరకాల పట్టణ మున్సిపల్ సరిహద్దుల్లో నాలుగు స్టాటిక్ సర్వ లైన్స్ టీంలతో ఏర్పాటు చేసిన హన్మకొండ, హుజురాబాద్,చలివాగు బ్రిడ్జ్ వెల్లంపల్లి మార్గాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టులను ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న తీరుపై డీసీపీ చెక్ పోస్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ కేంద్రాల్లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. డీసీపీ వెంట పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమారు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

. (లోకల్ గైడ్) హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.

**శంకుస్థాపన వివరాలు:**

రూ.45.15 కోట్లతో కరీంనగర్ జిల్లా రామడుగులో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన రూ. 5 కోట్లతో కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన.మంత్రి పొన్నం ప్రభాకర్మీ అందరి ఆశీర్వాదం తో ఉత్తర తెలంగాణ లోని కరీంనగర్ జిల్లాలో 13 కి 8 మంది శాసన సభ్యులను గెలిపించారు....గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైంది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో విద్యా ,వైద్యం , ఇరిగేషన్ అన్ని రంగాల్లో జిల్లాను అనుభవజ్ఞులైన ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి సారధ్యంలో జిల్లాను అగ్రగామిగా ఉంచే






ప్రయత్నం లో అభివృద్ధి కార్యక్రమంలో శాసన సభ్యులు ,మంత్రులం కలిసి వెళ్తున్నాం..నేరుగా పేద ప్రజల ఇళ్లకు వెళ్తున్న సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న ప్రభుత్వం మీద అసహనంతో మాట్లాడుతున్న ప్రతిపక్షాలు చూస్తున్నాం..శాసనసభ ఎన్నికల్లో మీ ఆశీర్వాదం తో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది..గత పార్లమెంట్ ఎన్నికల్లో మీకు సున్నా సీట్లు ఇచ్చారు.. ఉప ఎన్నికలు,సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉన్న ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆశీర్వదించి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..ఉమ్మడి జిల్లాలో ప్రతి మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలిప్రధాన మంత్రి స్వయంగా తెలంగాణ పట్ల వివక్షపూరితంగా మాట్లాడారు బీజేపీ నేతలు స్పందించలేదు...ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి, మంత్రులు ప్రధాన మంత్రి నీ బడ్జెట్ లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కలిసి విజ్ఞప్తి చేశాం..రెండు బడ్జెట్ లలో నిధులు కేటాయించలేదు..తెలంగాణ పై విషం చిమ్ముతున్న పవన్ కళ్యాణ్ తో తెలంగాణ బీజేపీ పొత్తుపెట్టుకొనిపెట్టుకొని ప్రజల్లోకి వస్తుంది..తెలంగాణ కి నిధులు ఇవ్వకుండా చిన్నచూపు చూస్తున్నారు.. తెలంగాణ కల్లుపడితే ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని విమర్శించారు..కొండగట్టు వస్తె ఉప ముఖ్యమంత్రి గా స్వాగతం పలికాం..తెలంగాణ ప్రజలను అవమాన పరిచిన తెలంగాణ ఏర్పాటు పట్ల వివక్ష పూరితంగా మాట్లాడిన ఎవరు చూస్తూ ఊరుకోరు..అటువంటి వ్యక్తులతో పొత్తు పెట్టుకున్న తెలంగాణ బీజేపీ పై తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు ఆలోచన చేయాలి..11 నా జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\